
1
నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
గురువారం 11 మే 2023



కొనుగోలు కేంద్రం వద్ద దర్నా



నవతెలంగాణ-నంగునూరు: ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వై.యస్. షర్మిల ఆదేశాల మేరకు మండల కేంద్రమైన నంగునూరు కొనుగోలు కేంద్రం వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ టీపీ మండల నాయకులు మాట్లాడుతూ తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేయాలన్నారు.ఎలాంటి కోతలు లేకుండా కొనుగోలు చేయాలని పేర్కొన్నారు.తూకం వేసిన 48 గంటల్లో రైతులకు డబ్బులు జమ చేయాలని కోరారు.ఎలాంటి జాప్యం లేకుండా కొనుగోళ్ల వేగవంతం చేయాలన్నారు.కొనుగోలు సెంటర్ల వద్ద కనీస సదుపాయాలు కల్పించాలని, టార్పాలిన్లు, గోనెసంచులు రైతులకు అందజేయాలని పేర్కొన్నారు.ముఖ్యంగా నీటి, విద్యుత్ సౌకర్యం కల్పించాలని వైఎస్సార్ఆర్ తెలంగాణ పార్టీ మండల పక్షాన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ మండల కోఆర్డినేటర్ యం.డి. ఇమ్రాన్ బోజు రాములు, బడుగు సదానందం గునేపల్లి శ్రీనివాస్ గౌడ్, నగేష్, శ్రీధర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను సాధించాలి

కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్

నవతెలంగాణ టేక్మాల్



అల్లాదుర్గం మండలం రాంపూర్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని బుధవారం కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ ఆవిష్కరించారు. అంతకుముందు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాణిక్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ అందరివాడని, కొందరివాడుగా చిత్రీకరించేందుకు మనువాదులు కుట్రలు చేస్తున్నారన్నారు. కులనిర్మూలన కోసం మనువాదాన్ని మట్టు పెట్టేందుకు పోరాడిన యోధుడు అంబేద్కర్ అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగ రిజర్వేషన్లు రక్షణ కోసం ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. అంబేద్కర్ ఆశయాలు సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి సంగమేశ్వర్ అధ్యక్షత వహించారు.. గ్రామ సర్పంచ్ శ్రీమతి...ఉప్ప సర్పంచ్ మరఇయమ్మ దళిత సంఘాల నాయకులు మల్లేశం, నవీన్, న్యాయవాది దర్శన్ ఎన్ విజయకుమార్ రాంపూర్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పదిలో బాలికలదే హవా

- సిద్దిపేట రెండు.. సంగారెడ్డి మూడో స్థానం
- మెదక్ 13వ స్థానం
- గురుకులాలు, ప్రభుత్వ పాఠశాల్లో పెరిగిన ఉత్తీర్ణత శాతం



పదో తరగతి ఫలితాలు వెలువడడంతో విద్యార్థుల సందడి కనిపించింది. ఉత్తీర్ణులైన విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సంబరాలు చేసుకున్నారు. 10 జీపీఏ సాధించిన విద్యార్థుల సంఖ్య పెరిగింది. ప్రభుత్వ పాఠశాలలు గురుకులాల్లో ఉత్తీర్ణత శాతం పెరిగింది. ఉమ్మడి జిల్లాలో వంద శాతం ఫలితాలు సాధించిన స్కూల్స్ కూడా ఉన్నాయి. సిద్దిపేట జిల్లా రాష్ట్రంలో రెండో స్థానంలో నిలవగా సంగారెడ్డి తిరిగి మూడో స్థానాన్ని నిలుపుకుంది. మెదక్ మళ్లీ వెనకబడి 13వ స్థానానికే పరిమితమైంది.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో సిద్దిపేట జిల్లా తన స్థానాన్ని నిలుపుకుంది. రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిచింది. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేట్ విద్యార్థులు కలిపి పదో తరగతి వార్షిక పరీక్షలకు బాలురు 7032 మంది, బాలికలు 7,124 మంది కలిపి మొత్తం 14,177 పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో బాలురు 6,927 మంది, బాలికలు 7,058 మంది కలిపి 13,985 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణత శాతం పరిశీలిస్తే...బాలురు 98.21 శాతం, బాలికలు 99.07 శాతం కలిపి జిల్లా మొత్తం ఉత్తీర్ణత 98.35 శాతంగా ఉంది. ప్రభుత్వ ప్రయివేట్ స్కూల్స్‌కు చెందిన విద్యార్థుల్లో అత్యధికులు ఉత్తీర్ణులయ్యారు. కేవలం ఒక్క శాతం మంది ఫెయిల్ అయ్యారు.

మూడో స్థానంలో సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లాలో పదో తరగతి ఫలితాలు ఆశాజనంగా ఉన్నాయి. గతేడాది మాదిరే రాష్ట్రంలో సంగారెడ్డి జిల్లా మూడో స్థానంలో నిలిచింది. జిల్లాలో బాలురు 10713 మంది పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 10367 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలుర ఉత్తీర్ణత శాతం 96.77గా ఉంది. బాలికలు 10645 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 10413 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బాలికల ఉతీర్ణత 97.82 శాతం ఉంది. జిల్లాలో బాలురు, బాలికలు కలిపి 21,358 మంది పరీక్షలకు హాజరుకాగా వీరిలో 20780 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. జిల్లా వ్యాప్తంగా 97.29 శాతం ఉత్తీర్ణత సాధించారు. గతేడాది 96.75 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో మూడో స్థానంలో నిలిచిన సంగారెడ్డి ఈ సారి మాత్రం 97.29 శాతంతో మళ్లీ మూడో స్థానంలోనే నిలిచింది.

మెదక్ మళ్లీ వెనకంజే

మెదక్ జిల్లా ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్రంలోనే చిట్ట చివరి స్థానంలో నిలిచింది. పదో తరగతి పరీక్షల ఫలితాల్లోనూ వెనకంజలోనే ఉంది. రాష్ట్రంలో 13వ స్థానంలో ఉంది. ఉమ్మడి జిల్లాలోని సిద్దిపేట రెండో స్థానంలో సంగారెడ్డి మూడో స్థానంలో నిలువగా మెదక్ మాత్రం 13వ స్థానానికే పరిమితమైంది. గ్రామీణ ప్రాంతం అధికంగా ఉన్న మెదక్ జిల్లాలో ఇంటర్, హైస్కూల్ విద్య పట్ల శ్రద్ధ చూపాల్సిన అవసరముందని పలువురు విద్యావేత్తలు కోరుతున్నారు. ప్రభుత్వ, ప్రయివేట్ విద్యా సంస్థల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని కోరుతున్నారు. జిల్లాలో బాలురు 5196 మంది, బాలికలు 5349 మంది పరీక్షలకు హాజరయ్యారు. బాలబాలికలు కలిపి జిల్లా వ్యాప్తంగా 10680 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా వీరిలో బాలురు 4695 మంది, 5007 బాలికలు కలిపి జిల్లా వ్యాప్తంగా 9702 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలురు 88 శాతం, బాలకలు 93.63 శాతం మొత్తం జిల్లాలో సగటు ఉత్తీర్ణత 90.34 శాతం మాత్రమే సాధించారు.

మతోన్మాదాన్ని వ్యతిరేకిస్తేనే దేశానికి భవిష్యత్



- కార్మికులకు అండగా సీఐటీయూ జెండా
- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

మతోన్మాదన్ని వ్యతిరేకిస్తేనే దేశానికి భవిష్యత్ ఉంటుందని, మతోన్మాదంపై ప్రజలు, కార్మికులు పోరాడాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు పిలుపు నిచ్చారు. ఐడిఏ బొల్లారంలోని హూతమాకి పేపర్ పరిశ్రమలో బుధవారం కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా యూనియన్ అధ్యక్షులు చుక్క రాములు హాజరై మాట్లాడా రు. నరేంద్ర మోడీ అవలంభిస్తున్న ఆర్థిక, మతతత్వ విధానాలపై దేశవ్యాప్తంగా సీఐటీ యూ పోరాడుతున్నదన్నారు. సెంటిమెంట్ అంశాల పట్ల ప్రజలు, కార్మికులు చీలిపోవడా నికి అవకాశం ఉందని, వాళ్ళ దారిలో పడకూ డదని హెచ్చరించారు. ప్రజలు, కార్మికులు చీలిపోతే నష్టం జరిగేది మనకే అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మణిపూర్‌లో గిరిజనల మధ్య చిచ్చుపెట్టిందని ఆరోపించారు. కనీసం అక్కడ శాంతి చర్చలు కూడా జరపట్లేదని, ప్రధాన మంత్రి ఏ మాత్రం పట్టించుకోవట్లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం అయిందన్నారు. కార్మికులు అన్ని విషయాలు ఆలోచించి హక్కుల కోసం పోరాడాలని, అందరూ ఐక్యం కావాలని కోరారు. కార్మికులకు అండగా నిలబడేది సీఐటీయూ మాత్రమేనన్నారు. భవిష్యత్‌తో మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బి.మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు కే.రాజయ్య, యూనియన్ నాయకులు మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్, కాళిదాస్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్యా యత్నం

నవ తెలంగాణ కొండపాక

ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం సాయంత్రం మండల కేంద్రమైన కొండపాకలో చోటుచేసుకుంది. ఆ గ్రామానికి చెందిన తేలు అశ్విని హైదరాబాద్ బోడుప్పల్ ప్రాంతంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపీసీ చదువుతోంది. మంగళవారం ఫలితాలు వెలువడడంతో ఇంటర్మీడియట్ ఫెయిల్ అయ్యానని తెలుసుకొని మనస్థాపానికి గురై గ్రామంలోని వారి ఇంటి ఆవరణలో ఉన్న క్రిమిసంహారక మందు సేవించి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే 108 వాహనంలో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం విద్యార్థి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు.

మండలంలో పది విద్యార్థులు ఘన విజయం

నవతెలంగాణ-తొగుట



మండల వ్యాప్తంగా పదో తరగతి విద్యార్థులు ఘన విజయం సాధించారని ఎంఈఓ యాదవ రెడ్డి తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ మండలం లోని 6 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉన్నాయన్నారు. అందులో 100 మంది బాలురు,77 బాలికలు విద్యానభ్యసించారని తెలిపారు. పూర్తి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. కెజిబివి పాఠశాలో 40 మంది, టియెస్ ఆర్డబ్ల్యుయెస్ 77 మంది బాలికలు పూర్తి గా 100% ఉత్తీర్ణత సాధించారని హర్షం వ్యక్తం చేశారు.మొత్తం విద్యార్థుల లో 3 బాలురు,15 మంది బాలికలు 10/10 జీపీఏ సాధించారని అన్నారు. ఆర్ అండ్ ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 27 బాలురు,31 మంది బాలికలు పరీక్షలు రాశారని తెలిపారు.మొత్తం 58 మందికి విద్యార్థుల కు గాను 57 మంది 98% ఉత్తీర్ణత సాధించారని అన్నారు.

చిన్నకోడూరు మండలం నూరు శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ - చిన్నకోడూరు

విద్యా సంవత్సరం 2022-23 లో చిన్నకోడూరు మండల పరిధిలో 16 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, 1 కెజిబివి అల్లీపూర్, 1 టిఎస్ఎంఎస్ ఇబ్రహీంనగర్ నుండి 431 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హాజరు కాగా 431 ఉత్తీర్ణత పొందగా నూరు శాతం ఉత్తీర్ణత పొందిన మండలంగా సిద్దిపేట జిల్లాలో చిన్నకోడూరు నిలిచింది. దీంతో సిద్దిపేట జిల్లా జడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ, చిన్నకోడూరు ఎంపిపి కూర మాణిక్యరెడ్డి, ఇంచార్జీ ఎంఇఓ దేశిరెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

పదో తరగతి ఫలితాలపై పీఆర్టీయూ హర్షం

నవ తెలంగాణ - సిద్దిపేట

పదవ తరగతి ఫలితాల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు పీఆర్టీయూ జిల్లా శాఖ అధ్యక్షులు ఆదరాసుపల్లి శశిధర్ శర్మ, గౌరవాధ్యక్షులు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి పంతం వెంకటరాజం తెలిపారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలోనే సిద్దిపేట జిల్లా అత్యుత్తమ ఫలితాలు సాధించి, ద్వితీయ స్థానంలో నిలిచే విధంగా చేసిన మంత్రి హరీశ్ రావు, శాసనమండలి సభ్యులు కూర రఘోత్తంరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, అడిషనల్ కలెక్టర్ కి, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి



రౌండ్ టేబుల్ సమావేశంలో కార్మిక, ప్రజా సంఘాల డిమాండ్

నవతెలంగాణ-సంగారెడ్డి

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని కార్మిక, ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని సుందరయ్య భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గత 12 రోజులుగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేస్తున్నారన్నారు. అయితే ప్రభుత్వం పరిష్కరించాల్సింది పోయి.. బెదిరించడం సరైంది కాదన్నారు. వెంటనే వారందనిరీ రెగ్యులర్ చేయాలని.. ఉద్యోగ భద్రత కల్పించాలని, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పంచాయతీ కార్యదర్శులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. మూడేండ్ల తర్వాత రెగ్యులర్ చేస్తామని చెప్పిన ప్రభుత్వం.. నాలుగేండ్లు దాటినా ఎందుకు చేయట్లేదని ప్రశ్నించారు.గ్రామపంచాయతీలను అభివద్ధి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి అవార్డులు తెస్తున్న వారిపై నిర్లక్ష్యం తగదన్నారు. సమ్మె చేస్తున్నారన్న పేరుతో నోటీసులు పంపి టర్మినేట్ చేస్తామని చెప్పడం దుర్మార్గమన్నారు. సమ్మె చేసే హక్కు ప్రతీ ఉద్యోగి, కార్మికుడికి ఉందన్నారు. సమస్య పరిష్కరించకుంటే వారి పోరాటానికి సీఐటీయూ, ప్రజాసంఘాలు అండగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సురేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాజయ్య, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్, యుబి నిజాం యూనియన్ జనరల్ సెక్రెటరీ ప్రవీణ్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యాదవరెడ్డి, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి



సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లికార్జున్

నవ తెలంగాణ మెదక్ టౌన్

పంచాయతీ కార్యదర్శులు 13 రోజులుగా, ఐకేపీ వీవోఏలు 24 రోజులుగా సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్షంగా వ్యవహరించడం సిగ్గు చేటని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లికార్జున్ అన్నారు. బుధవారం మెదక్ కెవల్ కిషన్ భవనంలో సీఐటీయూ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ కార్మికులు, ఉద్యోగస్తుల కష్టాలు పోవడానికే ప్రత్యేక తెలంగాణ పోరాటం నిర్వహించి రాష్ట్రాన్ని సాధించుకున్నామని, రాష్ట్రం ఏర్పడినా నేటికి ఉద్యోగుల, కార్మికుల సమస్యలు అధికంగా మారాయని మండిపడ్డారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తుంటే ఉద్యోగాలు తొలగిస్తామని భయభ్రాంతులకు గురిచేయడం నిరంకుశపాలనకు నిదర్శనమని అన్నారు. వెంటనే సమ్మె చేస్తున్న యూనియన్లను పిలిచి ప్రభుత్వం చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ మధ్యకాలంలో ముఖ్యమంత్రి సపాయి కార్మికులకు రూ.వెయ్యి పెంచుతున్నామని ప్రకటించడం పూర్తిగా కార్మికులను మోసం చేయడం తప్ప వారిపై ప్రేమతో కాదన్నారు. సపాయి కార్మికులు లక్డౌన్ సమయంలో ఫ్రెంట్ లైన్ ఉద్యోగులను అని చెప్పినా వారి సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం ముందుకు రావడంలేదని అన్నారు. రూ.వెయ్యి కాదు పెంచాల్సింది కార్మికుడి కుటుంబం ఆరోగ్యవంతంగా జీవించాలంటే కనీస వేతనం రూ.26 వేలు కావాలన్నారు. నిజంగా కార్మికులపై చిత్తశుద్ధి ఉంటే కనిస వేతనం అమలు చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఐకేపీ విఓఏ, పంచాయతీ కార్యదర్శిల సమ్మె విరమింపజేసే దిశగా అడుగులు వేయకపోతే కచ్చితంగా అనేక కార్మిక, ఉద్యోగ, నిరుద్యోగ సమ్మెలు, పోరాటాలు ముందుకు వస్తాయని అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష , కార్యదర్శిలు మహేందర్ రెడ్డి, బస్వరాజు, కోశాధికారి నర్సమ్మ ఉపాధ్యక్షులు మల్లేశం, కడారి నాగరాజు, సహాయ కార్యదర్శి నాగేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-కొండపాక



ఉమ్మడి కొండపాక మండలంలో బుధవారం విడుదల అయిన 10వ తరగతి ఫలితాలలో 16 ప్రభుత్వ పాఠశాలల్లో మొత్తం 565 మందికిగాను 565మంది వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఉమ్మడి కొండపాక మండం ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కుకునూర్ పల్లి ప్రభుత్వ పాఠశాలలో ఇద్దరు విద్యార్థినీలు అఖిల, అంజనలు 10/10 జీపీఏ సాధించారని అదేవిధంగా కుకునూరు పల్లి లోని సెంటెన్స్ ప్రైవేట్ పాఠశాల విద్యార్థిని సమీరా 10/10 జీపీఏ సాధించినట్లు కరస్పాండెంట్ చంటి వివరించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

9.8 సాధించిన కస్తూర్బా గాంధీ విద్యార్థిని

నవతెలంగాణ-చేర్యాల



ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదో తరగతి పరీక్షా ఫలితాలలో మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఎన్.శిరీష 9.8 జీపీఏ సాధించినట్లు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మా తెలిపారు. పాఠశాలలో మొత్తం 32 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా మొత్తం ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. శిరీష తో పాటు 9.5 లో ఏ స్వర్ణ, మనస్విని, 9.3లో డి.స్వాతి, ఏ.నవ్య,9.0లో డి.దివ్యసి హెచ్. యాదలక్ష్మి ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని దివ్యాంగుడి దుర్మరణం

నవ తెలంగాణ -దౌల్తాబాద్



మండల పరిధిలోని ఇందుప్రి యాల్ గ్రామ శివారులో బుధవారం అర్ధరాత్రి గజ్వేల్ చేగుంట రోడ్డుపై గుర్తు తెలియని వాహనం ఢీకొని దివ్యాంగుడు దుర్మరణం చెందిన సంఘటన చోట చేసుకుంది. ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... ఇందుప్రియాల్ గ్రామా నికి చెందిన పోతరాజు వెంకటే శం(34) రాత్రి ట్రై సైకిల్ పై రోడ్డు మార్గాన వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య రాజమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి తెలిపారు. మృతుని ఇద్దరు ఆడ పిల్లలు,ఒక కుమారుడు ఉన్నారు.

బాధితులకు ఎస్ఆర్ ఫౌండేషన్ చేయూత

నవతెలంగాణ దౌల్తాబాద్



రోడ్డు ప్రమాదంలో మృతి చెం దిన ఇందుప్రియాల్ గ్రామానికి చెం దిన నిరుపేద వికలాం గుడి కుటుంబా నికి ఆర్థిక సహాయం అందజే సి మానవత్వాన్ని చాటు కున్నారు ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజాసేవకురాలు మహమ్మద్ సు ల్తాన ఉమర్. బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. బీఆర్ఎస్ నాయకులు సూరంపల్లి కుమార్,ఎస్ఆర్ ఫౌండేషన్ కోశాధికారి మహమ్మద్ ఉమర్, గ్రామస్తులు సూర్య ప్రకాష్, మల్లేశం, రాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ నియోజకవర్గ ఎల్‌డిఎం కోఆర్డినేటర్‌గా కొల్కూరి నర్సింహారెడ్డి

నవతెలంగాణ-పటాన్‌చెరు



జహీరాబాద్ నియోజకవర్గ ఎల్‌డిఎం (లీడర్ షిఫ్ మిషన్) నియోజకవర్గ కోఆడినేటర్‌గా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, ఐఎన్‌టీయుసి జిల్లా అధ్యక్షులు కొల్కూరీ నర్సింహారెడ్డి నియమితులయ్యారు. బుధవారం పటాన్‌చెరు పట్టణంలో నర్సింహారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. గత 25 ఏండ్లుగా (1998 నుంచి) కాంగ్రెస్ పార్టీ లో వుంటు పేద మధ్య తరగతి ప్రజల సమస్యల పట్ల పార్టీ ఇచ్చిన పిలుపుల్లో చురుకుగా పాల్గొన్నట్టు తెలిపారు. అనేక ఎన్నికల్లో పలు గ్రామాలకు ఇన్‌ఛార్జీగా వ్యవహరించారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ యువత అభివద్ధి కోసం జహీరాబాద్ నియోజకవర్గానికి లీడర్ షిప్ మిషన్ కోఆడినేటర్ బాధ్యుడిగా తపకు చోటు కల్పించారన్నారు. తనపై నమ్మకం ఉంచి ఇంతటి బాధ్యతలు అప్పగించిన ఏఐసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజేష్ లిలోతియ, ఎఐసిసి తెలంగాణ ఇంచార్జీ మాణిక్ రావు ఠాక్రే, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గీతారెడ్డి, అఖిల భారత ఐఎన్‌టీయుసి అధ్యక్షుడు డా.జి సంజీవరెడ్డి, మానిఫెస్టో కమిటీ చైర్మెన్ మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ, సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి, జిల్లా డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డిలకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో జహీరాబాద్ నియోజకవర్గంలో గీతారెడ్డి అధ్వర్యంలో పార్టీ అభివద్ధి కోసం కృషి చేస్తానన్నారు.

పది ఫలితాలలో శ్రీచైతన్య ప్రభంజనం

నవ తెలంగాణ - సిద్దిపేట



పదో తరగతి పరీక్ష ఫలితాలలో శ్రీచైతన్య విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి విజయఢంకా మోగించారు. సిద్దిపేట పట్టణంలోని శ్రీ చైతన్య విద్యార్థులు 366 మంది పరీక్ష రాయగా అందులో 95 మంది విద్యార్థులు జీపీఏ 10/10, 93 మంది విద్యార్థులు 9.8, 94 మంది విద్యార్థులు 9.7తో ఉత్తమ ప్రతిభను కనబర్చారు. సరాసరి 9.4 మార్కులతో విజయ దుందుభి మోగించారు. పట్టణంలోనే కాకుండా 100 శాతం ఉత్తీర్ణతతో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాలలో జీపీఏ సాధించిన విద్యార్థులను రీజనల్ ఇంచార్జ్ రాజు, కోఆర్డినేటర్ లక్ష్మీ నాయుడు, పాఠశాలల ప్రిన్సిపల్స్ ఎజాస్ అలీ ,సునయన, ధనుంజయ విద్యార్థులను అభినందించారు. ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు ఫోన్ ద్వారా శ్రీ చైతన్య పాఠశాలల యాజమాన్యం మల్లంపాటి శ్రీధర్ , శ్రీవిద్య , డి జి ఎం లక్ష్మణరావు అభినందనలు తెలియజేశారు.

ఆరుగురు 10 జీపీఏ పాయింట్లు

నవ తెలంగాణ - సిద్దిపేట



పట్టణంలోని ఇందిరానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆరుగురు విద్యార్థులు 10/10 జీపే పాయింట్లు సాధించి తమ సత్తాను చాటారు. పాఠశాలలో 253 మంది విద్యార్థులు పదో తరగతి వార్షిక పరీక్షలు రాయగా, 249 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణరెడ్డి అభినందించారు.

పది ఫలితాల్లో మోడల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ



నవ తెలంగాణ-దౌల్తాబాద్

పదో తరగతి పరీక్షల ఫలితాల్లో దౌల్తాబాద్ మోడల్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన రమ్య,హేమంత్, మదర్ సాబ్, మహాత్మా జ్యోతిరావు పూలే సాంఘిక సంక్షేమ వెనుకబడిన గురుకుల పాఠశాలకు చెందిన అమృత్ రావు 10/10 జీపీఏ సాధించారు. మండలంలో మొత్తం 367 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 365 మంది ఉత్తీర్ణత సాధించారు.

రాష్ట్రంలో 4 స్థానం సాధించిన విద్యార్థి

నవతెలంగాణ జగదేవపూర్



జగదేవపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు గడ్డం కనకయ్య స్వప్నల కూతురు గడ్డం ఆశ్రీత 465/ 470 మార్కులతో ఇంటర్ మిడియేట్ మొదటి సంవత్సరం ఫలితాల్లో రాష్ట్రం స్థాయిలో 4 ర్యాంక్ సాధించారు. కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ జ్ఞాపికను అందించి అభినందించారు.

99 శాతం ఉత్తీర్ణత



నవ తెలంగాణ రాయపోల్

రాయపోల్ మండలంలో మొత్తం 337 విద్యార్థులు ఉండగా 99 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారని మండల విద్యాశాఖ అధికారి నర్సమ్మ తెలిపారు. మండలంలో 6 జిల్లా పరిషత్ పాఠశాలలు,1 కేజీబీవీ పాఠశాల ఉన్నాయి. వీటిలో మొత్తం 337 విద్యార్థులు ఉన్నారు. వీరిలో 333 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. అనాజీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 16 మంది విద్యార్థులు, బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 81 మంది విద్యార్థులు, రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 81 మంది విద్యార్థులు, రామారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 43 మంది విద్యార్థులు, రాంసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 43 మంది విద్యార్థులు, వడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 34 మంది విద్యార్థులు, కేజీబీవీ 42 మంది విద్యార్థులతో కలిపి 337 ఉండగా 4 విద్యార్థులు మండలం మొత్తం 99% ఉత్తీర్ణత సాధించారు. కాగా మండలంలో నలుగురు విద్యార్థులు 10 జీపీఏ గ్రేడ్ సాధించారు. వారిలో రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ముగ్గురు, పి.రక్షిత, పి.సాహితి,బి. అరవింద్ గౌడ్, కేజీబీవీ విద్యార్థి వి.శృతిక 10 జీపీఏ గ్రేడ్ సాధించిన విద్యార్థులు.

పది జీపీఏ పాయింట్లు సాధించిన విద్యార్థులు

నవ తెలంగాణ - సిద్దిపేట



పదో తరగతి ఫలితాల్లో పట్టణంలోని నారాయణ పాఠశాలకు చెప్పిన నలుగురు విద్యార్థులు 10/10 జీపీఏ పాయింట్లను సాధించారు. త్రిపుర రెడ్డి , అభిజ్ఞ, తనీషా, విష్ణువర్ధన్ లు 10/10 జీపీఏ పాయింట్లు సాధించారు. తొమ్మిది పాయింట్లకు పైగా ఏడుగురు విద్యార్థులు సాధించారు. పక్కా ప్రణాళిక, విద్యార్థుల కృషి ఫలితంగానే 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు.

పదిలో మెరిసిన అంగడికిష్టాపూర్ ఆణిముత్యం

నవతెలంగాణ-మర్కుక్



పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. గజ్వేల్ ప్రభుత్వ గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యనభ్యసించిన మర్కుక్ మండలం అంగడికిష్టాపూర్ గ్రామానికి చెందిన బిల్లా మంజుల శ్యాంసుందర్ కూతురు బిల్లా స్వాతిక 10/10 జీపీఏ సాధించారు. మర్కుక్ మండలంలోని ఐదు ఉన్నత పాఠశాలలు ఉండగా 225 మంది విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరు కాగా 222 మంది ఉత్తీర్ణులయ్యారు. ముగ్గురు మాత్రమే అనుత్తీర్ణులయ్యారు. మర్కు క్ ఉన్నత పాఠశాల విద్యార్థి సురేందర్ సింగ్ 9.8 జీపిఏ సాధించి మండల టాపర్ గా నిలువగా చేబర్తి ఉన్నత పాఠశాలకు చెందిన మహేష్ 9.7 జిపిఏ సాధించి ద్వితియ స్థానంలో నిలిచాడు.వీరిని పాఠశాల ఉపాద్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

పది ఫలితాలలో ప్రభుత్వ బాలికల విద్యార్థుల ప్రతిభ

నవ తెలంగాణ - సిద్దిపేట




బుధ వారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థినిలు తమ సత్తాను చాటారు. ఇంగ్లీష్ మీడియంలో 97 మందికి గాను 96 ఉత్తీర్ణత సాధించారు. ఫిరదౌస్, అక్షయలు 10/10 జీపీఏ పాయింట్లను సాధించారు. తెలుగు మీడియంలో 30 మంది విద్యార్థులకు గాను 28 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఉర్దూ మీడియం లో 14 మంది విద్యార్థులకు గాను 13 మంది విద్యార్థినీలు ఉత్తీర్ణత సాధించారు. సనాబి 10 బై 10 జిపిఏ ప్యాంట్లు సాధించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినిలను అభినందించారు.

పదిలో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ -హుస్నాబాద్ రూరల్



పదో తరగతి పరీక్షలలో హుస్నాబాద్ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. మోడల్ స్కూల్ 98 శాతం ఉత్తీర్ణత, నలుగురు విద్యార్థులు 10 జీపీఏ సాధించారు. పోలోజు అఖిల, చొల్లేటి హరిణి, శివనాద్రి వెన్నెల, తేలు శివ కౌశిక్‌లు 10 జీపీఏ సాధించినట్లు ప్రిన్సిపల్ అన్నపూర్ణ తెలిపారు. సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియంహై స్కూల్ పాఠశాలలో ఇద్దరు విద్యార్థులు మణికంఠ రెడ్డి, జి సీనిత 10 జీపీఏ సాధించారు.



లక్ష రూపాయల ఎల్‌ఓసి అందచేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-రామచంద్రాపురం

ఆపత్కాల సమయంలో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ కాలనీకి చెందిన సుల్తాన్ శంకరయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. మెరుగైన వైద్యం కోసం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా సీఎంఆర్‌ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన లక్ష రూపాయల ఎల్‌ఓసిని శంకరయ్య కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జీఎంఆర్ అందచేశారు.

నూతన వస్త్రాధారణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-నారాయణఖేడ్

మండలంలోని చాప్ట గ్రామానికి చెందిన జాడ సంగప్ప కుమారుల నూతన వస్త్రాధార కార్యక్రమంలో ఖేడ్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పాల్గొని.. చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మి బాయి రవీందర్ నాయక్, సర్పంచ్ సంగమ్మ సంగప్ప, బీఆర్‌ఎస్‌వీ నియోజక వర్గం అధ్యక్షులు తుర్కపల్లి అంజగౌడ్, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జర్మనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగావకాశాలు

నవతెలంగాణ-సంగారెడ్డి

జర్మనీలో సాఫ్ట్‌వేర్ డెవలపర్/ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, సిస్టమ్ అడ్మినిస్ట్రేటర్లు, ప్రాజెక్టు మేనేజర్లు, కన్సల్టెంట్లు, ఈఆర్‌పి మరియు ఐటి - సపోర్ట్ తదితర ఉద్యోగాల కోసం అర్హత గల అభ్యర్థులు టామ్ కామ్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులకు సంబంధిత రంగంలో 3 నుంచి 5 ఏండ్లు అనుభవం కలిగి ఉండాలన్నారు. గ్రాడ్యుయేట్ విద్యార్హతతో పాటు జర్మన్ భాషలో ప్రావీణ్యత గల అభ్యర్థులు అర్హులన్నారు. అర్హత గల అభ్యర్థులు టామ్ కామ్ వెబ్ సైట్ లేదా మొబైల్ యాప్‌లో నమోదు చేసుకోవాలని, లేదా తమ రెజ్యూమ్‌ను tomcom.itcordinator@gmail.comకు ఈ-మెయిల్ చేయాలన్నారు. ఈ అవకాశాన్ని ఆసక్తి, అర్హత గల వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈనెల 16న జాబ్‌మేళా

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా ఉపాధి శాఖ ఆధ్వర్యంలో ఈనెల 16న సంగారెడ్డిలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్టు జిల్లా ఉపాధి అధికారి వందన బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఫినో పేమెంట్స్ బ్యాంక్ కంపెనీలో 3 ఉద్యోగాల భర్తీకి.. 16న ఉదయం 11 గంటల నుంచి 2 గంటల వరకు సంగారెడ్డి బైపాస్ రోడ్డులో గల పాత వెలుగు ఆఫీస్‌లోని జిల్లా ఉపాధి కార్యాలయ ప్రాంగణంలో ఈ మేళా నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. అభ్యర్థుల వయస్సు 18 నుంచి 30 ఏండ్లలోపు ఉండాలని.. ఏదేని డిగ్రీ విద్యార్హతలు గల అభ్యర్థులు అర్హులన్నారు. జీతం రూ.18,000నుంచి రూ.50,000 వేల వరకు ఉంటుందన్నారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈనెల 16న నిర్ణీత సమయంలోగా విద్యార్హతల ధ్రువపత్రాలు, ఎస్ఎస్‌సి మెమో, ఆధార్ కార్డ్, కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులతో నేరుగా జాబ్‌మేళాకు హాజరుకావాలన్నారు. మరిన్ని వివరాలకు 08455-271010ను సంప్రదించాలన్నారు.

శ్రీ సాయి కృష్ణ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు



నవతెలంగాణ-సంగారెడ్డి

పదో తరగతి ఫలితాల్లో సంగారెడ్డి విద్యానగర్‌లో గల శ్రీ సాయి కృష్ణ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ డి.రామారావు తెలిపారు. పాఠశాలలో 66 మంది విద్యార్థులకు గాను 65 మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారన్నారు. బి. నాగరాజు, పి.అపర్ణలకు పదికి పది జీపీఏ వచ్చిందన్నారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు, బోధించిన అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఉన్నారు.

మున్సిపల్ టాపర్‌గా వాగ్దేవి హై స్కూల్ విద్యార్థిని



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బుధవారం వెలువడిన పదో తరగతి ఫలితాల్లో శ్రీ వాగ్దేవి హైస్కూల్ విద్యార్థిని హరిప్రియ 9.7 జీపీఏ సాధించి బొల్లారం మున్సిపల్ టాపర్‌గా నిలిచింది. అదేవిధంగా ఈ పాఠశాలకు చెందిన 7 మంది విద్యార్థులు 9.0 జీపీఏ సాధించి బొల్లారం పట్టణంలోనే చరిత్ర సృష్టించారు. కాగా టాపర్‌గా నిలిచిన విద్యార్థినికి పాఠశాల కరస్పాండెంట్ ఉదయభాస్కర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాలకు 100శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరికీ పాఠశాల, ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల తరపున అభినందనలు చెప్పారు.

పదోతరగతి ఫలితాల్లో రిషి హైస్కూల్ విజయఢంకా



నవతెలంగాణ-సంగారెడ్డి

పదో తరగతి ఫలితాల్లో రిషి హైస్కూల్ విజయఢంకా మోగించిందని పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీరెడ్డి తెలిపారు. శ్రావ్య ప్రవళిక, హాసిని, సాయి కీర్తన, ఆదిత్య, ఫర్హాన్‌లకు పదికి పది జీపీఏ వచ్చిందని అభినందించారు. ఆరు మంది విద్యార్థులకు 9.8 జీపీఏ వచ్చిందన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించడంలో కృషిచేసిన అధ్యాపక బృందానికి, ఇష్టంతో చదివి మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

పదిలో రాణించిన విద్యా భారతి విద్యార్థులు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని విద్యా భారతి పాఠశాల విద్యార్థులు పదిలో మంచి ప్రతిభ చాటారని పాఠశాల ప్రిన్సిపల్ టి కృష్ణారెడ్డి తెలిపారు. 18 మంది విద్యార్థులు విద్యార్థులు పరీక్షలు రాయగా 100శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. మొహమ్మద్, సరస్వతీలు 9.8, కృష్ణ 9.7 జీపీఏతో అత్యధిక మార్కులు సాధించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. అధ్యాపకులతో పాటు, సిబ్బంది సహకారంతో ఈ విజయం సాధించగలిగామన్నారు.

సెయింట్ ఆంథోనీస్ విద్యార్థుల విజయకేతనం



నవతెలంగాణ-సంగారెడ్డి

పదో తరగతి ఫలితాల్లో విద్యానగర్ సెయింట్ ఆంథోనీస్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని పాఠశాల ప్రిన్సిపాల్ ఆంథోనీ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 99శాతం ఉత్తీర్ణతతో పాటు 18 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించి.. సంగారెడ్డి పట్టణం లోనే మొదటి స్థానంలో నిలిచిందన్నారు. 128 మందికి 9 జీపీఏ ఆపై సాధించారన్నారు. ఈ విజయానికి కృషిచేసిన ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థులకు తల్లిదండ్రులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయానికి రూ.1,00,116 విరాళం



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

శ్రీశ్రీశ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణానికి విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ పటాన్చెరువు నియోజకవర్గం ఇన్చార్జ్ నాగులపల్లి నారాయణచారి ఒక లక్ష 116 రూపాయలు విరాళాన్ని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

ఊట్లలో అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని ఊట్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి ఆలయంలో మూడ్రోజులపాటు కొనసాగనున్న ఉత్సవాలలో భాగంగా బుధవారం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. సర్పంచ్ ఆంజనేయులు, జిల్లాల మండల పరిషత్ ఉపాధ్యక్షులు గంగు రమేష్, ఉప సర్పంచ్ జింకల రవీందర్,మాజీ సర్పంచులు జింకల శివరాజ్, వెంకట్రామిరెడ్డి, జాంగిర్ రెడ్డి జింకల శ్రీనివాస్, పంచాయతీ పాలకవర్గం ప్రతినిధులు, రమేష్ స్థానిక యువకులు గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వాహ కమిటీ ప్రతినిధి వర్గం నేతృత్వంలో మొదటి రోజు అయ్యప్ప స్వామి విగ్రహంతో పాటు గణపతి, సుబ్రహ్మణ్యస్వామి ఇతర విగ్రహాలను ఊట్ల, దాదిగూడ, రాంనగర్ కాలనీలలో భారీ స్థాయిలో ఊరేగింపుగా కార్యక్రమాలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు మరో రెండు రోజులపాటు జరగనున్నట్లు వారు చెప్పారు. శుక్రవారం అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట, ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేసినందుకు భక్తులు తరలిరావాలని వారు కోరారు.

బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాలభివృద్ధి



నవతెలంగాణ-సదాశివపేట

బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే రాష్ట్రంలోని ప్రతీ గ్రామం అభివృద్ధి చెందుతున్నదని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ అన్నారు. మండలంలోని వెల్టూరు గ్రామంలో రూ.2 కోట్ల 64 లక్షల నిధులతో చేపట్టిన బీటీరోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ లక్ష్మారెడ్డితో కలిసి బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో గ్రామాల రూపురేఖలు మారాయన్నారు. గత పాలకులు పల్లెల బాగోగులు పట్టించుకోలేదన్నారు. సదాశివపేట మండలంలోని 26 గ్రామాలకు బీటీ రోడ్ల నిర్మాణానికి 51 కోట్ల రూపాయలు మంజూరు అవడం జరిగిందని, త్వరలోనే ఆయా గ్రామాల్లో బీటీ రోడ్ నిర్మాణ పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తొంట యాదమ్మ కృష్ణ, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు మునిగి నవీన్ కుమార్, పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు, రైతు బంధు కో-ఆర్డినేటర్ అమరేందర్ రెడ్డి, ఎంపీడీవో పూజ, గ్రామ మాజీ సర్పంచ్ సత్యం, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

హనుమంతు నీకు నేనున్నా..

అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఎమ్మెల్యే జిఎంఆర్ భరోసా



నవతెలంగాణ-జిన్నారం

'హనుమంతు నీకు నేనున్నా' అంటూ అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వ్యక్తికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి భరోసానిచ్చారు. అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల కోసం మండలానికి వచ్చిన ఎమ్మెల్యేకు.. యువకుడు వడ్ల హనుమంతు చారి దీనస్థితిని స్థానిక నాయకులు, యువకులు, పాత్రికేయులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. జిన్నారానికి చెందిన హనుమంతు చారి మధుమేహంతో బాధపడుతూ.. ఇటీవలే కాలును పోగొట్టుకున్నాడు. దీంతో ఆయన కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కుంటున్నది. ఈ విషయం తెలియగానే.. ఎమ్మెల్యే స్పందించి.. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్, స్థానిక పాత్రికే యులతో కలిసి హనుమంతు ఇంటికి వెళ్లి స్వయంగా పరామర్శించారు. త్వరలో జైపూర్ కృత్రిమ కాలు ఏర్పాటు చేస్తామని, గిఫ్ట్ ఏ స్మైల్ పథకం కిందట ద్విచక్ర వాహనాన్ని సమకూరుస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే స్వయంగా తన ఇంటికి వచ్చి భరోసానివ్వడంతో.. తనకు ధైర్యం వచ్చిందని.. ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

పదో తరగతి ఫలితాల్లో సాయి కృష్ణవేణి ప్రభంజనం

- 14 మందికి 10 జీపీఏ పాయింట్లతో రాష్ట్రస్థాయి గుర్తింపు



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పట్టణంలోని సాయి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. పాఠశాలకు చెందిన 14 మంది (అభిజ్ఞ, అంజలి, చిన్మయి, దీక్షిత, ధనుష్, హరిణి, ముకుంద్, నివేదిత, సాయి వర్షిని, సంజయ్, శివ సాత్విక్, శ్రీజ, సుస్మిత, వంశీ) 10 జిపిఏ పాయింట్లు సాధించి రాష్ట్ర స్థాయి గుర్తింపు దక్కించుకున్నారు. కాగా ఈ స్కూల్‌కు రాష్ట్రస్థాయిలో 10 జీపీఏ పాయింట్లు అత్యధికంగా సాధించిన పాఠశాలగా గుర్తింపు వచ్చింది. విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరచడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ యన్. నాగరాజు విద్యార్థులను అభినందించారు. మొత్తం 84 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యాబోధన చేస్తున్నామన్నారు. చక్కటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, అధ్యాపకులకు, తల్లిదండ్రులను అభినందించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చక్కటి బోధన చేస్తున్నామని, అడ్మిషన్లు కూడా ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు.

వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

- 24వ రోజుకు చేరిన సమ్మె
- ప్రభుత్వం స్పందించే వరకు.. విరమింపబోమంటున్న వీవోఏలు



నవతెలంగాణ-గుమ్మడిదల

అర్హులైన వారికి సీసీలుగా ప్రమోషన్లు కల్పించడంతోపాటు.. తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని గత 24 రోజులుగా ఐకేపీ వీవోఏలు నిరవధిక సమ్మె చేస్తున్న విషయం విధితమే. ప్రభుత్వం స్పందించి.. తమ సమస్యలను పరిష్కరించేంత వరకు తమ సమ్మెను విరమించబోమని వారు స్పష్టం చేస్తున్నారు.

గుమ్మడిదల మండల కేంద్రంలో బుధవారం వీవోఏలు సమ్మె చేపట్టి.. మాట్లాడారు. వారికి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా గ్రామ సంఘం గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా వ్యక్తిగత అకౌంట్లో వేతనాలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వీవోఏల సంఘం అధ్యక్షురాలు మాధవి, ఉపాధ్యక్షులు కల్పన, కార్యదర్శి విధయ, ట్రెజరర్ విజయలక్ష్మి, సహాయ కార్యదర్శి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : అందోలు మండలంలో ఐకేపీ వీఓఏలు 24వ రోజు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి.. ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. రూ.10 లక్షల సాధారణ బీమా, ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఓఏల మండలాధ్యక్షులు మల్లయ్య, కార్యదర్శి ఆంజనేయులు కోశాధికారి విజయ, వీఓఏలు స్వప్న, హర్ష, బాలయ్య,లక్ష్మణ్, వీరమని, అఫ్సర్, అనిత, లక్ష్మి, చంద్రిక, మానస, సువర్ణ, రేణుక, లాయకలి, పోచయ్య, భాగయ్య, ఎం. అశోక్, ఎండి. ఫహీం, కవిత బి. అశోక్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



రాజేందర్, జగదీష్‌లకు ఘన సన్మానం



నవతెలంగాణ-జహీరాబాద్

తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా రెండోసారి ఎన్నికైన రాజేందర్, సెక్రటరీగా ఎన్నికైన జగదీష్‌లను బుధవారం ఘనంగా సన్మానించినట్టు మున్సిపల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు జీ. ప్రభా కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో రాజేం దర్ చేసిన కృషి ఎంతో అభినందనీయమని.. అందుచేతనే రెండోసారి కూడా అధ్యక్షుడిగా ఆయన్నే ఎన్నుకున్నారన్నా రు. అనంతరం మునిసిపల్ ఉద్యోగుల సమస్యల గురించి, మునిసిపల్ ఉద్యోగుల సంఘం గురించి వారితో చర్చించినట్టు తెలిపారు. కాగా వారు మాట్లాడుతూ.. మునిసిపల్ ఉద్యోగుల సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌గౌడ్, రమేష్. వెంకట్ గోపాల్ పాల్గొన్నారు.

జాన్‌వెస్లీ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ విజేతగా దిగ్వాల్ టీం



నవతెలంగాణ-జహీరాబాద్, కోహీర్

గత కొన్ని రోజులుగా జరుగుతున్న జాన్‌వెస్లీ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ విజేతగా దిగ్వాల్ టీం గెలిచింది. బుధవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో కోహీర్ టీంపై దిగ్వాల్ టీం విజయం సాధించింది. కోహీర్ మండలం పిచరగడి గ్రామంలో గత పదిరోజులుగా ఎంసీపీ యూత్ పిచరగడి ఆధ్వర్యంలో జాన్‌వెస్లీ ప్రీమియర్ టోర్నమెంట్ లీగ్ నిర్వహిస్తున్నారు. బుధవారం ఫైనల్ మ్యాచ్‌లో భాగంగా దిగ్వాల్, కోహీర్ టీంలు తలపడగా.. దిగ్వాల్ టీం విజయం సాధించింది. కాగా ఫైనల మ్యాచ్, ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు అనంత నవీన్ కుమార్ హాజరై.. విన్నర్‌గా నిలిచిన దిగ్వాల్ టీంకు కప్‌తో పాటు రూ.25,000 బహుమతి.. రన్నరప్‌గా నిలిచిన కోహీర్ టీంకు రూ.15,000లు అందించారు. మొత్తం 30 టీంలు ఈ మ్యాచ్‌లో పాల్గొనగా.. గడెన్ చిన్న, అవినాష్, బాలు, బుంటీ, బన్నీ చిన్న, రాజు, నోవ, ప్రశాంత్, సుగ్నానిల ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత్ నవీన్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామాల్లో క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. గెలుపోటములు సహజమన్నారు. ఈ క్రీడాకారులు ఇంకా బాగా ఆడి జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవికిరణ్, ఎంపీటీసీ రాహుల్, ప్రమోద్ కుమార్, యూత్ శేఖర్, జానీ, దినకర్, రాహుల్,అవినాష్, బాలు మోగులయ్యా, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-కొండాపూర్

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని టీఎస్‌హెచ్‌డిసి చైర్మెన్ చింతా ప్రభాకర్ అన్నారు. మండల పరిధిలోని తొగర్‌పల్లి సొసైటీ గోదాం వద్ద వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. రైతులు పండించిన ప్రతీ ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2060, బీ గ్రేడ్ ధాన్యానికి రూ.2040 మద్దతు ధర కల్పిస్తూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తున్నదని.. ప్రభుత్వ యార్డుల్లోనే విక్రయించాలన్నారు. అలాగే రైతులు కల్లాల వద్దనే ధాన్యాన్ని ఆరబెట్టుకుని కేంద్రాలకు తీసుకురావాలన్నారు. ధాన్యం అమ్మిన మూడ్రోజుల్లో రైతు ఖాతాలో డబ్బులు జమ అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ ఉమ్మడి మెదక్ జిల్లా వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం, టిఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఎం.విట్టల్, వైస్ ఎంపీపీ లక్ష్మీరామచందర్, జెడ్పీటిసి పద్మావతి పాండురంగం, తొగర్‌పల్లి సొసైటీ చైర్మెన్ మున్నూరు రాజు, ఆయా సొసైటీ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, పవన్ కుమార్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రుక్మద్దీన్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, మల్లెపల్లి ఎంపీటీసీ రాందాస్, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, వ్యవసాయ అధికారి పి.గణేష్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఈనెల 22న ఎమ్మార్పీఎస్ టీఎస్ శాంతియుత ర్యాలీ



నవతెలంగాణ-న్యాల్‌కల్

ఈనెల 22న సంగారెడ్డిలో ఎమ్మార్పీఎస్ టీఎస్ ఆధ్వర్యంలో చేపట్టనున్న శాంతియుత ర్యాలీకి సంబంధించిన వాల్ పోస్టర్‌ను బుధవారం జహీరాబాద్‌లో ఎమ్మెల్యే కే.మాణిక్‌రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ టీఎస్ జహీరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ మహిపాల్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని దళిత యువకులు ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. దళిత కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం రూ.10 లక్షలు దళితబంధు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే మాణిక్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. కోర్ కమిటీ సభ్యులు బి హనుమంతు, జిల్లా ఇన్చార్జ్ అనిల్ కుమార్, జహీరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మహిపాల్, టౌన్ ప్రెసిడెంట్ బండి నరసింహులు, న్యాల్ కల్ అధ్యక్షులు అనిల్‌కుమార్, ఝరాసంఘం మండలాధ్యక్షుడు నరసింహులు, జహీరాబాద్ మండల అధ్యక్షులు యాకూబ్, కోహిర్ మండల అధ్యక్షులు గోపాల్, మొగుడంపల్లి మండల అధ్యక్షులు ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

కార్మికుడి కుటుంబానికి రూ.9లక్షల పరిహారం



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

ఇటీవలే అకాల మరణం చెందిన ఓ కార్మికుడికి పరిశ్రమ యాజమాన్యం రూ.9 లక్షల నష్టపరిహారం అందజేసింది. వివరాల్లోకి వెళ్తే.. బొల్లారం మున్సిపల్ పరిధిలోని జ్యోతినగర్ కాలనీకి చెందిన మురళీ మాధవ్ గడ్డపోతారం పారిశ్రామికవాడలోని మెట్రోకేమ్ పరిశ్రమలో కార్మికుడిగా విధులు నిర్వహించేవాడు. అయితే ఇటీవల పరిశ్రమలో డ్యూటీ ముగించుకొని ఇంటికి వస్తుండగా.. మార్గమధ్యంలో అనారోగ్యానికి గురై అకాల మరణం చెందాడు. కాగా బీఆర్‌ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి బుధవారం పరిశ్రమ యాజమాన్యంతో సుదీర్ఘ చర్చలు జరిపి మృతుని కుటుంబానికి అండగా నిలిచారు. కౌన్సిలర్ చంద్రారెడ్డి విజ్ఞప్తి మేరకు రూ.9లక్షల నష్టపరిహారాన్ని పరిశ్రమ యాజమాన్యం మృతుడి భార్య రాజేశ్వరికి అందజేసింది. కాగా కష్టకాలంలో అండగా నిలిచిన నాయకులు చంద్రారెడ్డికి, శేఖర్‌కి, కాలనీ వాసులకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ ప్రతినిధులు, స్థానిక నాయకులు యాహన్, వాసు, కిష్టయ్య, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

20 ఏండ్లుగా చరిత్రను సృష్టిస్తున్న బ్రిలియంట్ విద్యార్థులు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలో గల బ్రిలియంట్ స్కూల్ విద్యార్థులు గత 20 ఏండ్లుగా ఉత్తమ ఫలితాలు సాధిస్తూ చరిత్ర సృష్టిస్తున్నారని పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ అన్నారు. బుధవారం ప్రకటించిన ఫలితాల్లో తమ పాఠశాలకు చెందిన 68 మంది విద్యార్థులకు గాను 68 మంది 100శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. పదికి పది పాయింట్లు సాధించిన సౌమ్య సాయి చరణ్, ఈశ్వర్, ప్రసాద్, గణేష్‌లను అభినందించారు. మిగతా విద్యార్థులు 9.8, 9.9 జీపీఏ సాధించారన్నారు. గత 20 ఏండ్లుగా జహీరాబాద్ పట్టణంలో తమ పాఠశాల అద్భుత మార్కులు సాధిస్తున్నదన్నారు. పాఠశాల సిబ్బంది, అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతోనే ఇది సాధ్యమైందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మిఠాయిలు తినిపించి అభినందించి.. వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.

పదిలో సెయింట్ ఆంథోనీస్ విద్యార్థుల విజయదుందుబి



నవతెలంగాణ-సంగారెడ్డి

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో శాంతినగర్ సెయింట్ ఆంథోనీస్ పాఠశాల విజయ దుందుబి మోగించిందని ఆ విద్యాసంస్థల చైర్మెన్ సాల్మన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 16 మంది విద్యార్థులు 10/10 జీపీఏ సాధించారన్నారు. 27 మంది 9.8, 27 మంది 9.7, 34 మంది 9.5, 27మంది 9.3, 23మంది 9.2, 22 మంది 9 జిపిఏ సాధించారన్నారు. 9 ఆ పైన 70శాతం విద్యార్థులు, 8 జీపీఏ ఆ పైన 90శాతం విద్యార్థులు సాధించారన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఈ. కరుణాకర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఈ. అరుణ రెడ్డి, అడ్మినిస్ట్రేషన్ హెడ్, ఈ. జయబాల్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ఈ. విజయ్ కుమార్ రెడ్డి ఉపాధ్యాయ బృందం, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రైతు శిక్షణా తరగతులను జయప్రదం చేయండి



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి, మెదక్ జిల్లాల రైతులకు ఈనెల 20, 21 తేదీల్లో సంగారెడ్డిలో నిర్వహించనున్న రైతు శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే.రాజయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ శిక్షణ తరగతుల్లో రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు.. ముఖ్యంగా రుణమాఫీ, ధరణి భూ సమస్యలు, గిట్టుబాటు ధరలు, విత్తన సబ్సిడీలు, అకాల వర్షాలకు నష్టపోయిన రైతుల పరిస్థితులు చర్చిస్తారన్నారు. అనంతరం భవిష్యత్ కర్తవ్యాలు రూపొందించుకోవడానికి జిల్లా స్థానిక సమస్యలతో పాటు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై పోరాటాల రూపకల్పన జరుగుతుందన్నారు. ఈ శిక్షణ తరగతులు జయప్రదానికి రైతు శ్రేయోభిలాషులు, రైతులు, ప్రజాప్రతినిధులు, సహాయ,సహకారాలు అందించి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యాదవ రెడ్డి, జిల్లా నాయకులు శ్రీనివాస్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనూ మెరుగైన ఫలితాలు



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణులైనట్టు ఎంఈఓ కృష్ణ తెలిపారు. మొత్తం మండలంలో 920 మంది విద్యార్థులకు గాను 919 మంది విద్యార్థులు పాస్ అయ్యారన్నారు. 18 మంది విద్యార్థులకు 10 జీపీఏ వచ్చినట్లు తెలిపారు. పట్టణంలోని సాయి కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో మొత్తం 14 మందికి 10 జీపీఏ పాయింట్లు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ నాగరాజు తెలిపారు. కేం బ్రిడ్జి ఉన్నత పాఠశాలలో సిహెచ్.నిహారిక, ఎం. వేదశ్రీ, విద్యార్థులు 10 జీపీఏ పాయింట్లు వచ్చినట్లు పాఠశాల కరెస్పాండెంట్ విష్ణువర్ధన్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మణరావు, డైరెక్టర్ గోపాల్ రెడ్డిలు తెలిపారు. 100శాత ఉత్తీర్ణత సాధించినట్లు వారు తెలిపారు. స్థానిక డాన్ బాస్కో పాఠశాలలో ఏడు మందికి 10 జీపీఏ పాయింట్లు వచ్చినట్లు ప్రిన్సిపల్ దీన, కరస్పాండెంట్ కురియన్, ఉపాధ్యాయులు బెన్నీ జోష్, రాజేందర్ రెడ్డి లు తెలిపారు.



అంధత్వ నివారణ కోసం కంటి వెలుగు



ఎమ్మెల్యే మదన్ రెడ్డి
నవతెలంగాణ-నర్సాపూర్

అంధత్వ నివారణ కోసం కంటి వెలుగు కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. బుధవారం నర్సాపూర్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కంటి వెలుగు కార్యక్రమంతో కంటి వ్యాధులు ఉన్న వారికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. రాష్ట్రంలో కంటి వెలుగు కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తుందని ఇప్పటికే 90 శాతం పూర్తయిందని అన్నారు. ప్రజలు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్ ,మండల పరిషత్ వైస్ ఎంపీపీ వెంకట నర్సింగ్ రావు ,మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శివకుమార్ ,మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్ ,మండల పార్టీ అధ్యక్షులు భోగ చంద్రశేఖర్, గ్రామ సర్పంచ్ శివకుమార్, నాయకులు పంబ లా బిక్షపతి, ఆంజనేయులు గౌడ్ ,కుమ్మరి నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు నిధుల మంజూరు



నవ తెలంగాణ-మెదక్ టౌన్ : మెదక్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 53.00 లక్షలు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి తెలిపారు. మెదక్ ఎమ్మెల్యే సిడిపి నిధుల నుంచి నియోజకవర్గంలోని మెదక్ పట్టణం వార్డ్ నెంబర్ ఒకటికి పద్మశాలి కమిటీ హాల్ నిర్మాణానికి రూ. 5 లక్షలు, అవుసులపల్లి బీసీ కమిటీ నిర్మాణానికి రూ.5 లక్షలు. మెదక్ మండలం పేరూరు గ్రామంలో జనరల్ కమిటీ హాల్ నిర్మాణానికి రూ.5 లక్షలు, ర్యాలమడుగు గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 5 లక్షలు, నిజాంపేట్ మండలం నస్కల్ గ్రామంలో బీసి కమ్యూనిటీ నిర్మాణానికి రూ.10 లక్షలు, మున్నూరు కాపు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.5 లక్షలు, గొల్ల కురుమ కమ్యూనిటీ నిర్మాణానికి రూ. 5 లక్షలు పాపన్నపేట్ మండలం జయపురం గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.5 లక్షలు హవేళిఘనాపూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి బీసీ కుర్మ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 3 లక్షలు, నార్సింగి మండలం శేరిపల్లి పల్లి గ్రామానికి మున్నూరు కాపు కమిటీ హాల్ నిర్మాణానికి రూ. 5 లక్షలు మంజూరు చేసినట్లు ఆమె తెలిపారు.

25వ రోజు కు చేరిన ఐకేపీ వివోఏల సమ్మె



సమస్యలు పరిష్కరించకుంటే ప్రభుత్వ కార్యక్రమాలను అడ్డుకుంటాం
నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

ఐకెపిలో వివోఏలుగా విధులు నిర్వహిస్తున్న వారి సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన సమ్మె 25 రోజుకు చేరుకుంది. బుధవారం మండలంలోని కూచారం మహిళా భవనంలో ఏర్పాటు చేసిన వివో సమావేశాన్ని మనోహర్‌బాద్ మండలంలోని సమ్మె నిర్వహిస్తున్న ఐకేపీ వివోఏలు అడ్డుకున్నారు. ప్రభుత్వం ఐకెపి వివోఏల సమస్యలు వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమలను అడ్డుకుంటామని వారు హెచ్చరించారు. ఐకేపీ వివోఏ సమస్యలు పరిష్కారం అయ్యే వరకు గ్రూప్ సమావేశాలు ఆపాలని మండలానికి చెందిన ఐకెపి వివోఏలు డ్వాక్రా గ్రూప్ సభ్యులకు విజ్ఞప్తి చేశారు. ఐకేపీ వివోఏ ల పట్ల కొంతమంది జిల్లాలో సీసీలు, ఏపియంలు అతి ఉత్సాహాన్ని చూపిస్తున్నారు. ఐకెపి వివోఏల పట్ల వేధింపుల గురిచేస్తున్నారని వెంటనే ఆపాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ అసిఫ్. ఐకెపి వివోఏ లు మంజుల.దీప, అనురాధ, కల్పన లక్ష్మి. హేమలత, సుధారాణి, మమత, అనిత, కవిత, వాణి తదితరులు పాల్గొన్నారు

చెరువులో పడి మహిళ మృతి



నవతెలంగాణ-పాపన్నపేట

బట్టలు ఉతకడానికి వెళ్ళి ప్రమాదవశాత్తూ చెరువులో పడి ఓ మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని మిన్‌పూర్ గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్ఐ విజయ్ కుమార్ కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన జంగం మల్లమ్మ (60) చేపలు అమ్ముకుంటూ (మత్స్యకారిని)గా జీవనం సాగిస్తున్నారు. బుధవారం ఉదయం గ్రామంలో ఉన్న చెరువు వద్ద బట్టలు ఉతికెందుకు వెళ్ళింది. బట్టలు ఉతుకుతుండగా ప్రమాద వశాత్తూ జారి నీట మునిగి పోయి ఊపిరి ఆడక మృతి చెందింది. అటుగా వెళ్లిన స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబీకులు ఘటనా స్థలానికి చేరుకుని పోలీసులకు సమాచారం అందించారు. స్థానికుల సహాయంతో మృత దేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతురాలి కుమారుడు గంగరాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

నిజాంపేటలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని రేణుక ఫంక్షన్ హాల్ లో 1997 - 98 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు సిల్వర్ జూబ్లీ వేడుకలకు అట్టహాసంగా నిర్వహించారు. నాడు చదువు చెప్పిన గురువులను పిలిపించుకొని వారిని ఘనంగా సన్మానించారు. విద్యార్థులు మాట్లాడుతూ 25 సంవత్సరాల తర్వాత అందరం కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆనాడు చదువు నేర్పిన గురువులకు కోటి కోటి దండాలన్నారు. అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని నింపడమే గురువుల కర్తవ్యం అని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ఆంజనేయులు చారి బాలయ్య , జనార్ధన్ రెడ్డి , విశ్వనాథ్ రాజిరెడ్డి , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

ఐకేపీ కొనుగోలు కేంద్రాల తనిఖీ



నవతెలంగాణ-చిలిపిచేడ్

మండల పరిధిలోని ఐకేపీ కొనుగోలు కేంద్రాలను శిలంపల్లి, సంల తాండాలలో బుధవారం అడిషనల్ డీఆర్డీవో భీమయ్య, డీపీఎం మోహన్‌లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాలలో 1000 నుంచి 1800 వరకు సంచులు నింపినవి ఉన్నాయని, లారీలు రావడం లేదని రైతులు మొరపెట్టుకున్నారు. లారీలు రాకపోవడంతో ధాన్యం నిలిచిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రేమలత, నర్మదా, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బైపాస్ వద్ద ఎంఎస్ఎన్ కంపెనీ బస్సు బోల్తా



నవతెలంగాణ-చేగుంట

చేగుంట బైపాస్ చెరువు కట్ట వద్ద బుధవారం చిన్న శంకరం పేట మండలం చందంపేట ఎం ఎస్ ఎన్ కంపెనీకి చెందిన బస్సు బొల్తా పడింది. సిద్దిపేట నుంచి చందంపేట కంపెనీలో పని చేస్తున్న 25 మంది ఉద్యోగులతో వెళుతున్న సమయంలో చేగుంట బైపాస్ చెరువు కట్ట వద్ద టర్నింగ్ వద్ద క్రాస్ చేస్తున్న క్రమంలో వెనుక నుంచి వచ్చిన మరో ట్రావెల్స్ బస్సు ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో రవి, శంకర్ రెడ్డికి ఒకరికి తీవ్ర గాయాలు కాగా, మరో 10 మంది సిబ్బందికి స్వల్ప గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు.

కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్య



నవతెలంగాణ-కొల్చారం

కుటుంబ కలహాలతో మనస్తాపం చెందిన యువకుడు చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కొల్చారం మండలం అప్పాజీపల్లి గ్రామంలో బుధవారం చోటు చేసు కుంది. కొల్చారం ఎస్సై శ్రీనివాస్ గౌడ్, గ్రామ స్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కన్నె బోయిన ఏగొండ (35) గత రెండేళ్లుగా సాగుచేసిన పంటలో సరైన దిగుబడులు రాక పంట పెట్టు బడుల కోసం చేసిన అప్పులు ఎక్కువయ్యాయి. దీంతో కుటుంబంలో తరచూ గొడవలు జరిగేవి దీంతో మనస్తాపం చెందిన ఏగోండ తెల్లవారు జామున గ్రామ శివారులోని చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య రేణుక, కుమారుడు మహేష్, కూతురు శ్రీనిత ఉన్నట్లు తెలిపారు. మృతుని భార్య రేణుక పిర్యాదు మేరకు కొల్చారం ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కేసు నమోదు చేసుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. బాదిత కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ ఛలం యూన్సీ లక్ష్మీ యాదగిరి, ప్రభుత్వాన్ని కోరారు.

ప్రియాంక గాంధీని కలిసిన సోమన్నగారి రచన రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

నిరుద్యోగ డిక్లరేషన్ కోసం హైదరాబాద్‌లోని సరూర్ నగర్ స్టేడియంలో భారీ బహిరంగ సభకు విచ్చేసిన ప్రియాంక గాంధీని సోమన్న గారి లక్ష్మి రవీందర్ రెడ్డి కుమార్తె ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర నాయకురాలు రచన రెడ్డి హైదరాబాద్ సెంట్రల్ యూని వర్సిటీ విద్యార్థి బృందంతో కలిశారు . ఈ సందర్భంగా నీళ్లు నిధులు నియామకాల పేరుతో ఏర్పడిన టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చి 9 సంవత్సరాలు గడిచిన ఇప్పటి వరకు నియామకాలు చేపట్టలేని స్థితిలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం తీరుపై ప్రియాంక గాంధీకి రచనా రెడ్డి వివరించారు.. అదేవిధంగా రాష్ట్రంలో నిరుద్యోగులు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు యూనివర్సిటీలను ప్రోత్సహిస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వ తీరుపై ప్రియాంక గాంధీ వినతి పత్రం అందజేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నవ తెలంగాణ మెదక్ టౌన్

మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెదక్ మండలానికి చెందిన 16 మంది లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. రూ.8,11,500 ల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరు చంద్రపాల్, నాయకులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

రైతు పక్షాన కేసీఆర్



ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి
నవతెలంగాణ-పాపన్నపేట

రైతు బాగుంటేనే తెలంగాణ రాష్ట్రం బాగుంటుందని నమ్మిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పాపన్నపేట మండల పరిధిలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల రైతన్నలు పెద్ద ఎత్తున పంట నష్టపోయారని పేర్కొన్నారు, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, పంట నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకుంటుందని ఆమె వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం 24 గంటల పాటు ఉచిత కరెంట్ అందిస్తున్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. అప్పటి ప్రభుత్వాలు ప్రజలకు కనీసం మంచినీళ్ళు, సాగునీళ్ల అందించ లేదని పేర్కొంటూ ,సింగూర్ నీళ్ల ఘనపూర్ ఆనకట్టకు వెళ్లాలంటే రైతన్నలు ధర్నాలు, రాస్తారోకోలు చేసే పరిస్థితి ఉండేద న్నారు. ఇప్పుడు అలా కాకుండా రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి సమయానుసారం ఘనపురానకట్టకు నీళ్ల వదులు తున్న విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అప్పటి ప్రభుత్వాలు వయోజనులను కులవృత్తుల వారిని పట్టించుకున్న పాపన పోలేదని, ప్రస్తుత ప్రభుత్వం వీరికి 2000 చొప్పున పెన్షన్ అందిస్తూ వారి బ్రతుకుకు భరోసా కల్పిస్తుందన్నారు. డీజిల్ పెట్రోల్ ధరల మూలంగా ప్రతి వస్తువుల ధర పెరుగుతుందనీ ఎమ్మెల్యే వివరించారు. ఎన్.ఆర్ ఈజీఎస్ కింద రాష్ట్ర ప్రభుత్వం రైతుల పొలాల్లో కల్లాలు కట్టిస్తుంటే కేంద్ర ప్రభుత్వం అడ్డుకుందని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు,

పది ఫలితాలలో సత్తా చాటిన గీతా విద్యార్థులు







100 శాతం ఫలితాలతో అగ్రగామిగా గీతా స్కూల్
నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

పదవ తరగతి ఫలితాలలో తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని గీతా స్కూల్ 100 శాతం ఉత్తీర్ణతతో అగ్రగామిగా నిలిచింది. 9 మంది విద్యార్థులు అద్రిక రెడ్డి , భాను వైష్ణవి, కీర్తన, నికిత ,స్ఫూర్తి, శ్రీశా, తేజస్విని , సాయి, సాయి వంశీలు 10/10 ఉత్తీర్ణతను సాధించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన పదవతరగతి పరీక్షా ఫలితాలలో తూప్రాన్ గీతా స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఫలితాలతో సత్తా చాటారు. 9 మంది విద్యార్థులు 10/10 జీ.పి.ఎ సాధించగా 17 మంది విద్యార్థులు 9.8 సాధించారు. వంద శాతం ఉత్తీర్ణతతో మరోసారి గీతా స్కూల్ అగ్రగామిగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి.రామాంజనేయులు, చైర్ పర్సన్ పి.ఉష, డైరెక్టర్లు బి.రాఘువేందర్ గౌడ్, కె.నారాయణ గుప్త, ప్రిన్సిపాల్ సి.హెచ్.వెంకట కృష్ణారావు, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ప్రేంరాజ్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలి



ఎన్టీఆర్‌కు భారతరత్న అవార్డు ఇవ్వాలి
టీడీపీ పొలిట్. బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖర్ రెడ్డి
రాష్ట్ర నాయకులు కాసాని వీరేష్
నవ తెలంగాణ-నర్సాపూర్

తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర నాయకులు కాసాని వీరేశంలు అన్నారు బుధవారం నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ కళ్యాణ మండపంలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా మినీ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన రావుల చంద్రశేఖర్ రెడ్డి, కాసాని వీరేశంలు మాట్లాడుతూ. తెలుగుజాతి ప్రాముఖ్యతను ప్రపంచ దేశాలకు తెలియజేసిన గొప్ప మహనీయుడు స్వర్గీయ ఎన్టీ రామారావు అన్నారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించి ఎన్టీఆర్ హయాంలో తెలుగుదేశం పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఎన్టీఆర్ మొట్టమొదటిగా వృద్ధాప్య పింఛన్లు. మహిళలకు ఆస్తిలో సగభాగం. రెండు రూపాయలకు కిలో బియ్యం .మహిళా యూనివర్సిటీ ఏర్పాటు వైద్య ఆరోగ్య యూనివర్సిటీ లను ఏర్పాటు చేసి ప్రజలకు మంచి పరిపాలన అందించారన్నారు. ఢిల్లీలో తెలుగు ప్రజలను మదరాశి అనేవారని ఎన్టీఆర్ వచ్చిన అనంతరం తెలుగు ప్రజల ఖ్యాతిని ఇనుమడింపజేసి తెలుగు ప్రజలకు ఢిల్లీలో మంచి గుర్తింపుని తెచ్చారని అన్నారు. అంతేగాక పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి మండలాల ఏర్పాటు ప్రజల వద్దకు పాలన ఎన్నో అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టాడన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు ఆధ్వర్యంలో హైదరాబాదు నగరం ఐటీ రంగంలో ఎంతో అభివృద్ధిని సాధించిందన్నారు. ఆనాటి తెలుగుదేశం పార్టీ అభివృద్ధి పనులే నేడు కనిపిస్తున్నాయని అన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చి 119 నియోజకవర్గాల్లో 17 పార్లమెంటు నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేసేందుకు ప్రతి కార్యకర్త కంకణబద్దులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు చరితా రెడ్డి , టిడిపి జాతీయ అధికార ప్రతినిధి జోష్న .మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ ,టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏకే గంగాధర్, మెదక్ పార్లమెంటు అధ్యక్షులు రమేష్,, నర్సాపూర్ నియోజకవర్గ కన్వీనర్ రమణారావు నాయకు లు సాయన్న కొండ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అన్ని మతాలకు సమాన ప్రాధాన్యత



జెడ్పీ చైర్ పర్సన్ రాకల హేమలత శేఖర్ గౌడ్
నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని మతాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని మెదక్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ రాకల హేమలత శేఖర్ గౌడ్ పేర్కొన్నారు బుధవారం మనోహరాబాద్ మండలంలోని జీడి పల్లి గ్రామంలో జిల్లా పరిషత్ నిధులతో నిర్మించనున్న ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి రాష్ట్ర మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గంగమ్మ ఎలక్షన్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో యాదగిరి రెడ్డి , వైస్ ఎంపీపీ విఠల్ రెడ్డి , ఎంపిటిసి స్వర్ణలత వెంకటేశ్ , సర్పంచ్ నాయకుని రేఖ మల్లేశం , జిల్లా ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పంచమి రేణు కుమార్ ,ఆత్మ కమిటీ డైరెక్టర్లు రామకృష్ణ , బండారు బిక్షపతి , ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ , సీనియర్ నాయకులు మన్నే నాగరాజు , మహిపాల్ రెడ్డి, రమేష్ గౌడ్ , బండి నరేందర్ గౌడ్ సుధాకర్ గౌడ్ , నరేష్ , సాయి రామ్, శైలేంద్ర పాల్గొన్నారు.

చివరి ధాన్యం వరకు కొంటాం



పిఎసిఎస్ చైర్మన్ యశ్వంత్ రెడ్డి
నవతెలంగాణ-టేక్మాల్

ధాన్యం రైతుల వద్ద నుంచి చివరి గింజ వరకు కొంటామని పిఎసిఎస్ చైర్మన్ యశ్వంత్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ చింత స్వప్న రవి, సహకార సంఘం సొసైటీ చైర్మన్ యశ్వంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోకుండా కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధర పొందాలన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదుకుంటుందన్నారు. రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప, ప్రధాన కార్యదర్శి అవినాష్ కుమార్ జిల్లా ఎంపీటీసీల ఫోరం ఉపాధ్యక్షురాలు నిమ్మ వాణి రమేష్, సర్పంచ్‌లు సుప్రజా భాస్కర్, సాయిలు, సత్యనారాయణ ఉపసర్పంచ్ పట్నం ప్రేమీల, మాజీ జేడ్పీటీసీ ముక్తార్, రాజయ్య గౌడ్, శ్రీనివాస్, కిష్టయ్య రమేష్, సుధాకర్ మాణిక్యం, మజహర్,రాములు, కీషన్, నరేందర్, మహేందర్, రాజేష్, శ్రీనివాస్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ స్థాయి క్రీడాకారులు నైపుణ్యాన్ని పొందాలి



రాష్ట్ర స్థాయికి ఎదిగే విధంగా ప్రతిభను పెంచుకోవాలి
మనోహరాబాద్ ఎంపీపీ పురం నవనీత రవి ముదిరాజ్
నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

యువత వేసవికాలంలో క్రీడల ద్వారా తమ ప్రతిభను జిల్లా స్థాయిలో లో నిరూపించుకొని రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొనే విధంగా ఎదగాలని మనోహరాబాద్ ఎంపీపీ పురం నవనీత రవి ముదిరాజ్ పేర్కొన్నారు, క్రీడాకారుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయాలని లక్ష్యంతో ఉద్దేశంతో ఈ నెల 15, 16, 17 తేదీలలో సీఎం కప్ పేరుతో క్రీడలను నిర్వహించాలని సీఎం కేసీఆర్ ఆదేశించడం జరిగిందన్నారు అందులో భాగంగా ఎంపీపీ పురం నవనీత రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు అందులో భాగంగా మండల స్థాయిలో క్రీడలను నిర్వహించడానికి ఎంపీపీ చైర్మన్‌గా, ఎమ్మార్వో , ఎస్సై, జడ్పిటిసి , ఎంపీడీవో , వివిధ శాఖల అధికారులు సభ్యులుగా ఉండే విధంగా కమిటీ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా ఆయా తేదీల్లో నిర్వహించే క్రీడలు మరియు క్రీడాకారులకు అవసరమయ్యే వాటిని సమకూర్చి, ఎలాంటి లోటుపాట్లు జరగకుండా ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని సమావేశంలో చర్చించినట్టు ఎంపీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి రెడ్డి తహసీల్దార్ బిక్షపతి జూనియర్ అసిస్టెంట్లు రామారావు ఎంపీడీవో కార్యాలయం సూపరిడెంట్ కృష్ణమూర్తి ఏఎస్ఐ, అధికారులు పాల్గొన్నారు.

సీఎం కప్ పోటీలకు ఆహ్వానం

నవతెలంగాణ తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

మండల స్థాయి క్రీడలలో పాల్గొనేందుకు జట్లను ఆహ్వానిస్తున్నట్టు మనోహరాబాద్ ఎంపీడీవో యాదగిరి రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 15 నుంచి 17 వరకు "సీఎం కప్' క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. (ఫుట్బాల్, వాలీబాల్, కబడ్డీ, కోఖో, అథ్లెటిక్స్) క్రీడలు ఉంటాయన్నారు. క్రీడా ప్రాంగణము మనోహరాబాద్ నందు నిర్వహించి విన్నర్ టీమ్స్‌ను జిల్లాస్థాయికి ఎంపిక చేయుటకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్టు ఆయన తెలిపారు. కావున ఆసక్తి గల వారు ఆధార్, కార్డు తో (వయస్సు 15-36), ప్రతి గ్రామపంచాయతీ నుంచి ఒక టీం ఉండే విధంగా పంచాయతీ కార్యదర్శి చూడవలెను. అలాగే వారి యొక్క పేర్లను సంబంధిత పంచాయతీ కార్యదర్శులు మండల కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు 12 న సాయంత్రం 5గంటలవరకు నమోదు చేసుకోగలరని తెలిపారు వివరాలకు ఎంపీడీఓ మనోహరాబాద్ జూనియర్ అసిస్టెంట్ రాజ్ కుమార్ 8328301008, రామారావు పిఈటి శ్యాంసుందర్, పీఈటీలు మంజులను 9441218230) నంబర్లకు సంప్రదించాలని ఎంపీడీవో సూచించారు.

రజాక్ పల్లిలో కంటి వెలుగు ప్రారంభం



నవతెలంగాణ-నిజాంపేట : మండల పరిధిలోని రజాక్ పల్లి గ్రామంలో బుధవారం గ్రామ సర్పంచ్ ధర్మా సునీత ఆధ్వర్యంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరూ భాగ్యస్వాములై కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి వెలుగు కార్యక్రమం 16 తేదీ వరకు కొనసాగుతుందని. గ్రామ ప్రజలు తమ కంటికి సంబంధించి కంటి పరీక్షలు నిర్వహించుకొని ప్రభుత్వం అందించే ఉచిత కంటి అద్దాలను అందజేస్తుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సత్యనారాయణ గౌడ్, కార్యదర్శి గీతాంజలి, బిఆర్ఎస్ నాయకులు ధర్మా నాగరాజు,హెల్త్ సూపర్వైజర్ శ్యామల, ఏఎన్ఎం మహేశ్వరీ, ఆశా వర్కరు నాగలక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

కమ్యూటినీ హాల్‌ను మంజూరు చేయాలి



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మాల కులస్తులకు కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని మండల మాలమహానాడు అధ్యక్షుడు బండారి చంద్రయ్య కోరారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ, ఎంపీ, ఎమ్మెల్యే కోటాల నుంచి రూ.10 లక్షల చొప్పున మంజూరు చేయాలని మాల కులస్తులు జిల్లా మాల మహానాడు అధ్యక్షుని ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డికి గత సంవత్సరం జనవరిలో వినతిపత్రం అందజేశారు. అదే విధంగా సీఎం రాజకీయ కార్యదర్శి, మెదక్ ఎమ్మెల్సీ షేర్ సుభాష్ రెడ్డికి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి కూడా వినతిపత్రాలు అందజేయడం జరిగిందని చంద్రయ్య తెలిపారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీలకు వినతి పత్రాలు ఇచ్చినా, 18 నెలలు అవుతున్నా ఎలాంటి స్పందన లేదన్నారు. నిజాంపేట మండల కేంద్రంలో కొత్త బస్టాపు వద్ద టెంటు వేసుకొని రిలే నిరాహార దీక్షలు చేసినప్పటికీ కమ్యూనిటీ హాల్ మంజూరు చేయకపోవడం చాలా విచారించదగ్గ విషయం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. దళితులు ఎన్ని వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ దళితులను పట్టించుకోవడంలేదనడానికి ఇదే ఒక నిదర్శనమన్నారు. తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల మంత్రి కొప్పుల ఈశ్వర్ వెంటనే స్పందించి దళితులకు చెందాల్సిన కమ్యూనిటీ హాల్ వెంటనే మంజూరు చేసేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

బాలికలదే హవా..

13కు పడిపోయిన ఉత్తీర్ణత శాతం

నవ తెలంగాణ-మెదక్ టౌన్ : పదోతరగతి వార్షిక పరీక్షా ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. మెదక్‌లో ఈ సారీ కూడా బాలికలే ముందంజలో ఉన్నారు. గతేడాదితో పోలిస్తే మెదక్ జిల్లా పదో తరగతిలో మరింత వెనుకబడింది. 2021-22 విద్యా సంవత్సరంలో 11వ స్థానంలో నిలవగా ఈ సారి 13వ స్థానానికి దిగజారింది. 2022 -23 విద్యా సంవత్సరంలో మొత్తం 10, 680 మంది విద్యార్థులు పరీక్ష రాయగా వారిలో 9,702 మంది (90.84 శాతం) ఉత్తీర్ణత సాధించారు. అందులో బాలురు 5,335 మంది పరీక్ష 4,695 మంది (88 శాతం), బాలికలు 5,345 మంది పరీక్ష రాయగా 5,007 మంది (93.68 శాతం) పాసయ్యారు. వీటిలో యాజమాన్యాల వారిగా పరిశీలిస్తే ఎయిడెడ్ 75.00 శాతం, ఆశ్రమ 61.11 శాతం, బిసి వెల్ఫేర్ 99.52, ప్రభుత్వ 69.58, కెజిబివి 92.60, మోడల్ స్కూల్స్ 94.39, ప్రయివేట్ స్కూల్స్97.87, టీఎస్ రెసిడెన్షియల్ 99.31, మైనార్టీ వెల్ఫేర్ 93.90, సోషల్ వెల్ఫేర్ 98.44, ట్రైబల్ వెల్ఫేర్ 94.74, జిల్లా పరిషత్ స్కూల్స్ 88.42 శాతం నమోదైంది. మొత్తంగా మెదక్ జిల్లా వ్యాప్తంగా 90.83 శాతం ఉత్తీర్ణత నమోదైంది. జిల్లాలో 67 మంది విద్యార్థులు10 జిపిఏ సాధించగా ప్రయివేట్ స్కూల్స్‌లో 53 మంది విద్యార్థులు, బిసి వెల్ఫేర్ లో 6 గురు, మోడల్ స్కూల్స్ లో ముగ్గురు, జిల్లా పరిషత్ స్కూల్స్‌లో 5 గురు 10 జిపిఏ సాధించారు. రీకౌంటింగ్ చేయించుకోవాలనుకునే విద్యార్థులు ఒక్కో సబ్జెక్ట్‌కు రూ 500 చొప్పున, రీ వెరిఫికేషన్ కు రూ 1000 చొప్పున ఫీజు చెల్లించి నేరుగా లేదా రిజిస్ట్రార్ పోస్ట్ ద్వారా ప్రభుత్వ పరీక్షల విభాగానికి దరఖాస్తు చేసుకోవాలని డిఈఓ ప్రొఫెసర్ రాధా కిషన్ తెలిపారు.

నిజాంపేట మండలంలో 96 శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-నిజాంపేట : మండల పరిధిలోని 7 ప్రభుత్వ పాఠశాలలు, 2 ప్రవేట్ పాఠశాలలో 96శాతం పాసయ్యారు. ఈ మేరకు 202 మంది విద్యార్థులగాను 194 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇందులో బాలురు 104 గాను 100 మంది, బాలికలు 98 గాను94 మంది ఉన్నారు. ఇందులో ప్రవేట్ పాఠశాలలో చదువుతున్న వై యశ్వంత్ 9.8గా, సాత్విక్ 9.7 గా, ప్రభుత్వం పాఠశాలలో చదువుతున్న ఎస్ మనీష 9.5 గ్రేడ్ సాదించారు. నిజాంపేట జడ్పీహెచ్ఎస్ విద్యార్థి బండారి విజయ్ చరణ్, కు 8.8 మండలంలో మొత్తం గా 96 .శాతం మంది విద్యార్థులు పాసయ్యారు. నిజాంపేట మండల విద్యాధికారి నీలకంఠం ఉత్తీర్ణత శాతాన్ని చూసి విద్యార్థులను అభినందించారు. కష్టపడి చదివిన వారికి ఎప్పటికీ విజయాలే వరిస్తాయన్నారు.

టేక్మాల్‌లో 91 శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-టేక్మాల్ : టేక్మాల్ మండలంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు మొత్తం 479 మంది హాజరు కాగా 434 మంది ఉత్తీర్ణత సాధించారు. 45 మంది అనుత్తీర్ణులైనారు. టేక్మాల్ మండలం 91 శాతం ఉత్తీర్ణత సాధించింది. ఇందులో ఉన్నత పాఠశాలకు చెందిన మహేశ్వరి 10, సూర్య వర్ధన్ 9.7 జీపీఏలు సాధించగా ఎలకుర్తి ఉన్నత పాఠశాలకు చెందిన సౌమ్య , ధనుర ఉన్నత పాఠశాల కు చెందిన మహేశ్వరీ 9.3, కస్తూరి 9.2, ఎల్లుపెట్ ఉన్నత పాఠశాల కు చెందిన నగేష్ 9.2,,తంపులూర్ ఉన్నత పాఠశాలకు చెందిన మధులత 9.0, కుసంగి ఉన్నత పాఠశాల నిహారిక 9.0, టేక్మాల్ ఉన్నత పాఠశాలకు చెందిన చంద్ర కిషోర్ ,హారిక లు 8.5, బొడ్మ ట్ పల్లి ఉన్నత పాఠశాలకు చెందిన యశశ్విని, రుక్మిణి లు 8.2,, భవ్య రాధిక,సునీత 8.0 జీపీఏ సాధించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు టేక్మాల్ మండల విద్యాధికారి నీలకంఠం , మండల విద్యాభిమానులు అభినందించారు.

పదవ తరగతిలో 99 శాతం శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-రేగోడు : మండలంలో రేగోడు మోడల్ పాఠశాల, కస్తూర్బా గాంధీ, రేగోడు ఉన్నంత పాఠశాల, జగిర్యాల, లింగంపల్లి , గజవాడ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు పదవ తరగతిలో 183 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 181 మంది విద్యార్థులు పాసయ్యారు . మండలంలో 99 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ కార్యాలయం సిబ్బంది తెలిపారు.

పది ఫలితాల్లో జెడ్పిహెచ్ఎస్ విద్యార్థుల జయభేరి



నవతెలంగాణ-వెల్దుర్తి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం వెల్లడించిన ఫలితాల్లో మండల కేంద్రంలో జెడ్పిహెచ్ఎస్ వెల్దుర్తి పాఠశాలకు చెందిన శివ సాయి 10 జీపి సాధించి మండలానికి ప్రతిష్ఠ తెచ్చి పెట్టారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య అభినందించాడు. ఆనంద్ 9.8 సాధించారన్నారు. 9.5 రాజేశ్వరి మంచి ఫలితాలు సాధించారన్నారు బండ పోసానిపల్లి పాఠశాలకు చెందిన 46 మంది విద్యార్థుల్లో 41 మంది పాసయ్యారన్నారు 8.5 సాధించాలన్నారు మానేపల్లి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలకు చెందిన 66 మందిలో 59 మంది పాసై ఏడుగురు ఫెయిలయ్యారన్నారు 89.39 సాధించారన్నారు మాసాయిపేట్ మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు చెందిన 42 మందికి విద్యార్థులకుగాను 41 మంది పాసై 98% సాధించారన్నారు కుకునూరు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు చెందిన 78 మంది విద్యార్థులకుగాను 68 మంది విద్యార్థులు పాసై 97% పాస్ అయ్యారన్నారు. కేజీబీవీ వెల్దుర్తి పాఠశాలకు చెందిన 42 మంది గాను ఒకరు ఫెయిల్ సమీక్ష 8.5 జీపి సాధించారన్నారు జెడ్పిహెచ్ఎస్ కొప్పులపల్లి గ్రామానికి చెందిన 23 మంది విద్యార్థులు పరీక్ష రాయగ 21 మంది పాసై 87% వచ్చినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. జెడ్పిహెచ్ఎస్ కుకునూరు పాఠశాలకు చెందిన 70 మంది విద్యార్థులకుగాను 68 మంది విద్యార్థులు పాసై 97% పాస్ అయినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. ఎంఈఓ యాదగిరి తెలిపిన వివరాల ప్రకారం దాదాపుగా అన్ని పాఠశాలలో ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించారు.





నవతెలంగాణ-చేగుంట : చేగుంట మండలంలోని 14 జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో 778 విద్యార్థులు ఇటీవల పదవ తరగతి పరీక్షలు రాయగా, బుధవారం వచ్చిన పదో తరగతి ఫలితాలలో ఐదు పాఠశాలల విద్యార్థులు 13 మంది 10వ తరగతి ఫెయిలయ్యారు. తెలంగాణ మోడల్ పాఠశాలలో ఒకరు, చేగుంట జడ్.పి.హెచ్.ఎస్‌లో ఆరుగురు, మక్క రాజుపేట లో ముగ్గురు, ఇబ్రహీంపూర్ ఇద్దరు, వడియారం పాఠశాలలో ఒకరు ఇలా 13 మంది ఫెయిలయ్యారు. చందాయి పేట జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో బోర్ర సాయిరాం అనే విద్యార్థి 10/10 సాధించగా, మాడల్ పాఠశాలలో ఐశ్వర్య 9.8 , సౌమ్య 9.8 , ఉత్తీర్ణత సాధించారు.

పేదింటి వధువు వివాహానికి పుస్తె మట్టెలు



నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని లింగోజిగూడ గ్రామానికి చెందిన బ్రహ్మయ్య మల్లమ్మ దంపతుల కూతురు దీవెన వివాహానికి. బుధవారం పిల్లుట్ల గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ తన వంతు సహాయంగా పుస్తె మెట్టెలు అందజేశారు.

నవతెలంగాణ
సిద్దిపేట
గురువారం 11 మే 2023



గ్రామాల్లో నీటిమంటలు



నవతెలంగాణ- గజ్వేల్

మిషన్ భగీరథ నీరు రెండు రోజులుగా రాకపోవడంతో గ్రామాల్లో నీటిమంటలు కనిపించాయి. ఒకప్పుడు తాగునీటి కోసం కిలోమీటర్ల కొద్ది వెళ్లి తెచ్చుకున్న రోజులు గుర్తుకొచ్చాయనే చెప్పాలి. ముందస్తు సమాచారం లేకపోవడంతో గ్రామీణ, పట్టణ ప్రజలు ఇబ్బంది పడ్డారు. రాత్రికి రాత్రి నిర్ణయాలు తీసుకోవడం వల్ల ప్రజాప్రతినిధులు, ప్రజలు ఏమి చేయలేకపోయారు. అధికారులు సైతం పై నుండి సమాచారం వచ్చే వరకు వారికి కూడా క్షేత్రస్థాయిలో ఇబ్బంది పడ్డారు. రెండు మూడు రోజుల ముందు చెబితే కొంత నీటిని నిలువ చేసుకునే వారిని స్థానిక ప్రజాప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సర్పంచులు, మున్సిపల్ పరిధిలో కౌన్సిల్ సభ్యులు ప్రత్యేక ట్యాంకర్లను పెట్టి బుధవారం నీటి సరఫరా చేయక తప్పలేదు. గజ్వేల్ మిషన్ భగీరథ ప్లాంట్ నుండి దుబ్బాక గజ్వేల్ నియోజకవర్గం నీటి సరఫరా చేస్తారు. పైప్లైన్ మరమతులో భాగంగా నీటి సమస్య ఏర్పడడానికి చెప్పాలి. అసలే వేసవికాలం అయినందున ఒకటి రెండు రోజులు తాగునీరు రాకపోవడంతో ప్రజలు తల్లడిల్లి పోయారు.

దళారులను నమ్మి మోసపోవద్దు



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల పరిధిలోని లింగరాజు పల్లి, తిరుమలాపూర్, మాచినపల్లి, కోనాపూర్ గ్రామాలలో బుధవారం వడ్ల కొనుగోలు కేంద్రాలను ఎంపీపీ గంగాధరి సంధ్య వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు ఇప్ప లక్ష్మి ప్రారంభించారు. అనంతరం రైతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలు గిట్టు బాటులో కనిపిస్తూ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. అన్నదాతలు దళారులను ఆశ్రమించి మోసానికి గురి కాకూడదని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు కేత కనకరాజు, గడ్డమీద భాగ్య ఎల్లం , బొక్కల సుగుణ, పంచమి స్వామి ఎంపీటీసీలు బండారు దేవేందర్, మల్లేశం, గ్రామ పాలకవర్గ సభ్యులు సెర్ప్ మండల అధికారి కిషన్, సీసీ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌పై ఈటెల, గద్దర్ ఫోకస్

- కేసీఆర్‌పై పోటీకి సై అంటున్న నేతలు

నవతెలంగాణ-గజ్వేల్

సాధారణ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాజకీయ పార్టీల్లో వేడి రాజుకుంటోంది. ప్రస్తుతం అందరి దృష్టి గజ్వేల్ నియోజకవర్గ గడ్డపై పడింది. ఇందులో ముఖ్యమంత్రి కేసీఆర్ పై పోటీ చేయాలని గట్టి పట్టుదలతో పలువురు నాయకులు కాలు దువ్వుతున్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ముందు వరుసలో ఉన్నారని రాజకీయ పరిస్థితులు అంచనా వేస్తున్నాయి. ఇటీవల గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి కార్యకర్తలు నాయకులు తరచుగా ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ కలుస్తున్న సందర్భంలో పార్టీ అధిష్టానం సూచన కోసం ఎదురుచూస్తున్నానని నాయకులతో చెప్పుకొస్తున్నారు.



గజ్వేల్‌తో 30 సంవత్సరాల ఈటలకు అనుబంధం

గజ్వేల్ నియోజకవర్గంలో ఈటల రాజేందర్ కు 30 సంవత్సరాల అనుబంధం ఉన్నది. 1990 నుండి గజ్వేల్ ప్రాంతంలో ఆయనకు పౌల్ట్రీ ఫారం బిజినెస్ చేస్తున్నారు. నియోజకవర్గంలోని వర్గల్ ములుగు మండలాలలో ఇప్పటికే ఆయనకు పరిచయాలు, శుభకార్యాలకు ఆపద, సంపదలకు తరచూ హాజరవుతున్నారు. అంతేకాకుండా గజ్వేల్, జగదేపూర్, తూప్రాన్ మనోహరాబాద్ మండలాలతో కూడా సైతం మంచి పట్టు ఉంది. 2001 నుండి గజ్వేల్ నియోజకవర్గం లో ఈటెల రాజేందర్ టిఆర్ఎస్ లో కీలక నాయకులుగా అప్పట్లో పనిచేశారు. అప్పట్లో గజ్వేల్ అసెంబ్లీ ఎస్సీ రిజర్వేషన్ ఉండటంవల్ల రాజేందర్ ను కరీంనగర్ జిల్లాలో పార్టీ బలోపేతానికి తో పాటు ఆయన స్వస్థలం అక్కడనే ఉంది కాబట్టి మార్పు చేశారు. ఇటీవల బీజేపీలో చేరడంతో కెసిఆర్ తో విభేదాలు రావడం మూలం గా గజ్వేల్ అసెంబ్లీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై పోటీ చేయాలని ఫోకస్ పెట్టారు. పార్టీ ఆదేశాల కోసం ఎదురుచూస్తున్నారని పార్టీ నేతలు అంటున్నారు.



గజ్వేల్‌పై ఫోకస్ పెట్టిన గద్దర్

గజ్వేల్ నియోజకవర్గంలోని తూప్రాన్ మున్సిపల్ కేంద్రానికి చెందిన యుద్ధనౌక, ప్రజా గాయకుడు గద్దర్ గజ్వేల్ నుండే పోటీ చేస్తానని ఇటీవల ప్రకటించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పై పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. ఏ పార్టీ అనేది ఇప్పుడే చెప్పలేమన్నారు. స్వతంత్ర అభ్యర్థిగా లేదా కాంగ్రెస్, బీఎస్పీ, బిజెపి పార్టీలు ఆహ్వానిస్తే పార్టీ టికెట్ ఇస్తే ఆలోచిస్తామని అనుచరులతో చెప్పుకోవస్తున్నారు. ఇకనుండి తూప్రాన్ కేంద్రంగా ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని ఆయన చెప్పారు. గజ్వేల్ నియోజకవర్గంలో రాజకీయ వేడెక్కుతుంది.



గజ్వేల్ నుంచే కేసీఆర్

గజ్వేల్ నుండి ముఖ్యమంత్రి కేసీఆర్ పోటీ చేయాలని సొంత పార్టీ కార్యకర్తలు నాయకులు ఇప్పటికే పలు తీర్మానాలు చేసి మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకుపోయారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పోటీ గజ్వేల్ నుండి ఉంటుందని దాదాపు ఖరారు అన్నట్లు మంత్రి మాటలు బట్టి తెలుస్తుంది.

వివిధ పార్టీల నుంచి టికెట్ ఆశిస్తున్న నేతలు

బిజెపి నుండి నంద గౌడ్, నల్లమల్ల శ్రీనివాస్, గురువారెడ్డి, రాంప్రసాద్ రావు, కాంగ్రెస్ పార్టీ నుండి ప్రస్తుతం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, మాదాటి జస్వంత్ రెడ్డి, బండారు శ్రీకాంత్ రావు, తూముకుంట అంక్ష రెడ్డి, తెలంగాణ రక్షణ సమితి పార్టీ నుండి గజ్వేల్ అభ్యర్థిగా ఇంద్ర గౌడ్ పోటీ చేస్తానని ప్రకటించుకున్నారు. పార్టీ అధిష్టానం సైతం తన వైపు ఉందని చెప్పారు.

వీవోఏలను సెర్ప్ ఉద్యోగుల గుర్తించాలి



నవతెలంగాణ-గజ్వేల్

ఐకేపీ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఐడీ కార్డులు ఇవ్వాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సమ్మె మూడో రోజు చేరుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్ డి సి ప్రతాప్ రెడ్డి కి వినతి పత్రాలు అందజేయడం జరిగింది .ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ వివోఎలకు కనీస వేతనాలు, సెర్ప్ దార ఐడి కార్డులు వచ్చే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు, అభయహస్తం రుణాలు ఇప్పించడంతోపాటు అనేక విధాలుగా ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో భాగస్వామ్యం అవుతున్న ప్రభుత్వ సమావేశాలకు డ్వాక్రా మహిళలు తీసుకువస్తున్న వివోఎ కుటుంబాలకు న్యాయం జరగడం లేదని అన్నారు. వస్తున్న 3900 వేతనాలతో కుటుంబాలు గడవని పరిస్థితి ఉందని వేతనాలు వెంటనే పెంచాలని అన్నారు. సమ్మెకు రానే బ్రేక్ లైనింగ్ యూనియన్ పరిశ్రమ కార్మికులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో గజ్వేల్ ములుగు వర్గల్ జయదేవ్పూర్ మండలం వివో ఏలు యూనియన్ నాయకులు నికిత కనకయ్య, ఎల్ల స్వామి ,రుక్మిణి ,బల్ల స్వామి, వేణుగోపాల్ ,సరిత ,మౌనిక ,రాములు, లతా, బిక్షపతి, యాదగిరి ,నర్సింలు, అండాలు, జ్యోతి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మల్లన్నసాగర్ చేపల వేటకు వెళ్లి వ్యక్తి గల్లంతు



నవతెలంగాణ-తొగుట

మల్లన్నసాగర్ ప్రాజెక్టులో చేపల వేటకు వెళ్లి వ్యక్తి గల్లంతు అయిన సంఘటన ఆర్ అండ్ ఆర్ కాలనీలో చోటు చేసుకుంది. బుధవారం ఎస్ఐ కర్ణాకర్ రెడ్డి తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నా యి. గజ్వేల్ మండలంలోని ముత్రాజ్ పల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన కొమ్ము రమేష్ (30) మంగళవారం ఉదయం 10 గంటలకు గొడుగు సాయిలు ,సింగరమైన కనకయ్య ఇద్దరు స్నేహితులతో కలిసి గజ్వేల్ లో వ్యవసాయ పనులకు వెళ్లారు. వ్యవసాయ పనుల అనంతరం మధ్యాహ్నం సమయంలో మల్లన్న సాగర్ రిజర్వాయర్ పల్లెప హెడ్ గ్రామ శివారులో చేపలు పట్టడానికి వెళ్లారు. ముందుగా గొడుగు సాయిలు, సింగరమైన కనకయ్యలు తెప్పలు వేసుకుని మల్లన్న సాగర్ లోపలికి చేపల వేటకు వెళ్లారు. ఆ సమయంలో కొమ్ము రమేష్ నీటి అంచున కూర్చొని ఉన్నాడు. ఇద్దరు వ్యక్తులు లోపలికి వెళ్లి తిరిగి వచ్చేసరికి కొమ్ము రమేష్ కనిపించలేదని అతని మిత్రులు మృతుని అన్న కొమ్ముకిష్టయ్య ఫోన్ చేసి వివరించారని తెలిపారు. అతని బట్టలు, చెప్పులు ఒడ్డు మీద ఉన్నాయని అన్నారు. మృతుని అన్న మల్లన్న సాగర్ రిజర్వాయర్‌కు వచ్చి చూసే సరికి ఒడ్డున బట్టలు, చెప్పులు ఉన్నాయి. తమ్ముడు రమేష్ లేకపోవడంతో రాత్రి 10 గంటలకు తొగుట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.మృతుని అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని ఎస్ఐ తెలిపారు.

రైతుల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం





నవతెలంగాణ-దుబ్బాక రూరల్

దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రైతుల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని , తిమ్మాపూర్ ఎంపీటీసీ రామవరం మాధవి రెడ్డి, పద్మనాభునిపల్లి సర్పంచ్ కండ్లకొయ్య పర్శారాములు అన్నారు. బుధవారం దుబ్బాక మండల పరిధిలోని పద్మనాభునిపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించే వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్‌తో కలిసి ఎంపీటీసీ రామవరం మాధవి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రైతులకు అండగా ఉండాలనే లక్ష్యంతో ఐకేపీ, ఏఎంసీ,పీఏసీఎస్ సెంటర్ల ద్వారా కొనుగోలు ప్రక్రియ చేపట్టారని అన్నారు. ఇటీవల వడగండ్ల వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల రూపాయల నష్టపరిహారం అందించనున్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రాలని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం డాకయ్య, ఉపసర్పంచ్ మీస మల్లయ్య, ఏఎంసీ డైరెక్టర్ రుద్రారం లింగం, వెలుగు సీసీ గౌతమి, ఐకేపీ నిర్వాహకులు రజిత, రేణుక, రేఖ, హమాలీ కార్మికులు మల్లారెడ్డి,నరేష్, రాజు, ,రాజమల్లు,రైతులు మండల బాలయ్య సిద్దన బాలయ్య, బొమ్మ ఎల్లయ్య ,గుండెల్లి భూమయ్య, తదితరులు ఉన్నారు.

పీజీ వార్షిక పరీక్ష ఫీజు చెల్లించాలి

నవ తెలంగాణ - సిద్దిపేట

డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 2022-23 విద్యాసంవత్సరానికి పీజీ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు జూన్ 2లోగా అపరాధ రుసుము లేకుండా పరీక్ష ఫీజు చెల్లించాలని రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ భవాని తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ టీఎస్ ఆన్ లైన్ లోఫీజులు చెల్లించాలని, ద్వితీయ సంవత్సరం వారికి జూలై 3 నుండి 8 వరకు, ప్రథమ సంవత్సరం వారికి జులై 10 నుండి 15 వరకు, మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

పది ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత



నవతెలంగాణ-మద్దూరు

పదవ తరగతి ఫలితాల్లో మద్దూరు దూల్మిట్ట మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ మొగుళ్ళ నరసింహారెడ్డి బుధవారం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో మద్దూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి 9.8 మోడల్ స్కూల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థికి 9.8 సాధించినట్లు ఆయన తెలిపారు కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడంతో పాఠశాల ఎస్ఓ స్వప్న విద్యార్థులను అభినందించారు

ఫోన్ పోతే సీఈఐఆర్‌ఆఫ్ ద్వారా అప్‌లోడ్ చేసుకోవాలి



నవతెలంగాణ-తొగుట

ఫోన్ పోతే సీఈఐఆర్‌ఆఫ్ ద్వారా అప్‌లోడ్ చేసు కోవాలని ఎస్ఐ కర్ణాకర్‌రెడ్డి తెలిపారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ముత్రాజపల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీ చెందిన గూడూరి అనిల్ కుమార్ అనే వ్యక్తి గతంలో తన ఒప్పో ఏ 78 అనే మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. ఫోన్ పోయిందని బాధితుడు తొగుట పోలీసు స్టేషన్ రావడంతో ఫోన్ డిటేల్స్ సీఈఐఆర్ అప్లికేషన్‌లో ఎంటర్ చేశామన్నారు. ఆఫ్ ద్వారా గుర్తించడంతో ఫోన్ దొరికిన వ్యక్తి నుంచి స్వాధీనం చేసుకొని బాధితునికి అందజేశామని తెలిపారు. పోయిన ఫోన్ దొరకడంతో అందుకు బాధితుడు హర్షం వ్యక్తం చేశారు. మిగతా ఎవ రైనా ఫోన్ పోగొ ట్టుకున్నట్లైతే సి ఈ ఐ ఆర్ అప్ ద్వారా అప్లై చేసు కోవాలని సూచించారు.మనకు పరిచయం, తెలియని వ్యక్తులు ఫోన్ అమ్మిన కొనవద్దని తెలి పారు.

సత్తాచాటిన ప్రభుత్వ వసతి గృహం విద్యార్థి



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న మహాత్మా జ్యోతిరావు పూలే వసతి గృహం విద్యార్థి సగ్గం నిహిత రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పది ఫలితాల్లో 10/10 జీపీఏ సాధించి వసతి గృహ పేరును ఆకాశానికి ఎత్తారు. మండల వ్యాప్తంగా గల ప్రైవేట్ పాఠశాలలో 9.8 జీపీఏ సాధించగా ప్రభుత్వ వసతి గృహం విద్యార్థి మాత్రం వారికి పోటీగా నిలిచినట్లైంది. 10 జీపీఏ సాధించినందుకు వసతి గృహం ఉపాధ్యాయులను మరియు సిబ్బందికి పలువురు అభినదించారు. నిహితను కూడా పలువురు మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలం రెడ్యానాయక్ తండాకు చెందిన ధారావత్ కోటానాయక్ ప్రమాదవశాత్తు బావి దగ్గర కరెంటు షాక్‌తో మృతి చెందడంతో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. భవిష్యత్తులో కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ శివలాల్ నాయక్, అమర్, సుధాకర్, రూపేష్ నాయక్, బాలరాజునాయక్, భీమా నాయక్, సుధాకర్, కళ్యాణ్, ఉదయ్ కుమార్, సాయి, బాబు తదితరులు పాల్గొన్నారు

గురుకుల టీచర్స్ ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లాకు చెందిన డిగ్రీ, బీఈడీ పూర్తయిన నిరుద్యోగ యువతీ, యువకులకు బీసీ స్టడీ సర్కిల్ నిర్వహించే గురుకుల టీచర్స్ ఉద్యోగానికి ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సిద్దిపేట బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ పి కృష్ణ దయాసాగర్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ దరఖాస్తుదారులు తమ యస్.యస్.సి, ఇంటర్, డిగ్రీ, బిఈడి, కులం, ఆదాయం, ఆధార్ కార్డు, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో ఈ నెల12 నుంచి 25 వరకు ఆన్లైన్లో »»%WWW.tsbcstudycircle.cgg.gov.in% on-line దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 5 లక్షలకు మించకూడదని, ఇంతకుముందు ఏదైనా ప్రభుత్వ స్టడీ సర్కిల్లో కోచింగ్ పొందినట్లయితే ఈ శిక్షణకు అనర్హులని, శిక్షణ కాలంలో అభ్యర్థులకు స్టైఫండ్, స్టడీ మెటీరియల్ అందించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్స్ 08457-224941,9966673095, అడ్రస్ ఓల్డ్ డీఈఓ ఆఫీస్ పక్కన, పోస్ట్ ఆఫీస్ వెనకాల నాసర్ పుర, నందు గల బిసి స్టడీ సర్కిల్ కార్యాలయం, సిద్దిపేట నందు ఆఫీసు వేళలో సంప్రదించాలని సూచించారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ- గజ్వేల్

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి సూచించారు. బుధవారం గజ్వేల్ మున్సిపల్ పట్టణానికి చెందిన పలువురు బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు ఆయనను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలన్నీ మంచి ఆదరణ చెందుతున్నాయని ఆయన తెలిపారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు చేరుతున్నాయని ఆయన పేర్కొన్నారు. గజ్వేల్ నియోజకవర్గం లో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త పనిచేయాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రాతినిధ్య వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. డిసెంబర్ నాటికి వచ్చే ఎన్నికలకు కోసం కార్యకర్తలు నాయకులు నియోజకవర్గంలో ఆయా మండలాల నాయకులు పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, ఎన్నికల నాటికి మరింత రూపం మారుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కళ్యాణ్ కార్ నర్సింగారావు, నాగు ముదిరాజ్, కన్నయ్య యాదవ్, మల్లేశం, ఎల్లేష్, నాగరాజు గౌడు, యాదవ్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ-మర్కూక్

రైతు సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని, రైతులకు సాగు నీరు, అధిక ధాన్యం ఉత్పత్తితో దేశంలోనే రాష్ట్రం ముందంజలో వుందని ములుగు పీఏసీఎస్ చైర్మన్ బట్టు అంజిరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని దామరకుంట,మర్కూక్ గ్రామాలలో ములుగు పీఏసీఎస్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎంపిటీసిల ఫోరం మర్కూక్ మండలాధ్యక్షులు రాజమైన కృష్ణ యాదవ్,పీఏసీఎస్ డైరెక్టర్ దుబ్బాక యాదగిరితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కె.చంద్ర శేఖర్ రావు కోట్ల రూ.లు ఖర్చు పెట్టి రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. రైతుకు ఆరబోసిన నాణ్యత ప్రమాణాలు పాటించి ధాన్యం తీసుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో దామరకుంట సర్పంచ్ గాయిత్రి బాలనర్సయ్య ,మర్కూక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, కొండపోశమ్మ ఆలయ డైరెక్టర్ మాదవరెడ్డి, మాజీ ఎంపీటీసి ఎస్.రాంరెడ్డి, జి.గోపాల్ రెడ్డి, ఉపసర్పంచులు అంజనేయులు,జగదీష్ సింగ్,,సీఈవో రమేష్ బాబు, ఎవో నాగేందర్ రెడ్డి, ఎఈవోలు రజనీకాంత్, అశ్వినిఎఫ్ఏ మల్లేశం, బీఆర్ఎస్ గ్రామాద్యక్షులు బి.మహేష్ యాదవ్,నాయకులు మేర కృష్ణ, శ్రీశైలం, సంతోష్,సంజీవరెడ్డి,హమాలీ సంఘం నాయకులు, తదితరులున్నారు.

నిరాశాజనకంగా పది ఫలితాలు

- పర్వాలేదనిపించిన ఆదర్శ, కేజీవీబీ విద్యార్థులు
- మండలంలో 98.48 శాతం ఉత్తీర్ణత
- ఫలితాల్లో బాలికలదే పైచేయి
- 10 జీపీఏతో నూరుశాతం ఉత్తీర్ణత సాధించిన సెయింట్ పల్లోటీ

నవతెలంగాణ-బెజ్జంకి

మండల వ్యాప్తంగా పది పలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలనే అధికారుల లక్ష్యం నిరాశాజనకంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పది పలితాల్లో మండలం 98.48 శాతం ఉత్తీర్ణత సాధించింది. మండల వ్యాప్తంగా 461 మంది విద్యార్థులు పది పరీక్షలకు హాజరవ్వగా 454 మంది ఉత్తీర్ణులై 7గురు విద్యార్థులు అనుఉత్తీర్ణులయ్యారు.బాలికలు 99.6 శాతం, బాలురు 97.15 శాతం ఉత్తీర్ణులవ్వగా పది పలితాల్లో బాలికలే పైచేయిగా నిలిచారు. మండల కేంద్రంలోని ఆదర్శ(5 మంది),కేజీవీబీ(1) విద్యాలయ విద్యార్థులు పది పలితాల్లో 9.7 జీపీఏ సాదించి పర్వాలేదనిపించారు.రేగులపల్లిలోని సెయింట్ విన్సెంట్ పల్లోటీ పాఠశాల విద్యార్థులు పది పలితాల్లో 9 మంది విద్యార్థులు10 జీపీఏతో నూరు శాతం ఉత్తీర్ణత సాధించి సత్తా చాటారు.

సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి

- రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దేవి రవీందర్



నవతెలంగాణ-కొండపాక

ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల పక్షపాతి అని రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దేవి రవీందర్ అన్నారు. బుధవారం కుకునూరు పల్లి మండల పరిధిలోని మాతుపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ బచ్చలి మహిపాల్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల వాకిట్లోకి కొనుగోలు సెంటర్లను తీసుకువచ్చి ప్రభుత్వం మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోల శ్రీనివాస్ ఆత్మ కమిటీ డైరెక్టర్ శంకర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కోల రవీందర్ ఇరసాల కర్ణాకర్ గ్రామ పార్టీ అధ్యక్షులు కృష్ణ గౌడ్ చరణ్ కొంతం రాజు భూరమైన నర్సింలు గౌడ్, కృష్ణారెడ్డి లింగం, మసూద్ క్రిష్ణ, మామిడి బోనాల సామి సుధాకర్ యాకుబ్ తదితులు పాల్గొన్నారు.

అక్కన్నపేటలో వందశాతం ఉత్తీర్ణత



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలంలో పదో తరగతి ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత నమోదయిందని ఎంఈఓ నరసింహారెడ్డి బుధవారం తెలియజేశారు. మండలంలోని గౌరవెల్లి ఉన్నత పాఠశాలలో బోయిని వందన 9.8 జీపీఏ, బైరీ అక్షిత 9.7, బైరి అంజలి 9.7, సురేందర్ రెడ్డి 9.7, 9.5 నలుగురు,9.0 జీపీఏ 15 మంది సాధించారని అన్నారు. 34 మందికి అందరూ పాస్ అయ్యారని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి వారిని అభినందించారు. అక్కన్నపేట కేజీబీవీలో కే. రమ్య 9.8 జీపీఏ, జె.స్వాతి 9.7 జీపీఏ, 9.0 జీపీఏ కంటే ఎక్కువ గ్రేడ్ వచ్చిన వారు 15 మంది ఉన్నారని ఎంఈఓ నరసింహారెడ్డి తెలిపారు. వీళ్ళందరికీ కేజీబీవీ ప్రిన్సిపాల్ సరిత అభినందనలు తెలియజేశారు.

కోతకు గురైన బీటీరోడ్డు

- పొంచి ఉన్న ప్రమాదం



నవతెలంగాణ-తొగుట

బీటీరోడ్డు కోతకు గురై ప్రమాదకరంగా మారినా పట్టించుకునే వారే లేకుండా పోయారని లింగాపూర్ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. కొద్దిరోజుల క్రితం వెంకట్రావు పేట నుండి సూరంపల్లి వరకు పంచాయతీ రాజ్ నిధుల ద్వారా బిటి రోడ్ నిర్మాణం చేశారని తెలిపారు. ఇదే క్రమంలో లింగాపూర్ సమీపంలో మల్లన్నసాగర్ కేనాల మీద బ్రిడ్జి నిర్మాణం చేశారని ఇదే స్థలంలో బ్రిడ్జి పక్కన రోడ్ కోతకు గురైందని చెప్పారు. ఈ విషయం కాంట్రాక్టర్ కు తెలిపిన ప్రయోజనం లేదని కనీసం పట్టించుకోవ డం ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్ పై వచ్చే నీరంతా ఇక్కడ నుండి కెనాల్ లోకి వెళ్లడంతో రోడ్ దాదాపు సగం వరకు కోతకు గురైందని అన్నారు.దీని వల్ల ప్రమాదాల జరిగే అవకాశం ఉందని సూచించారు. రాత్రి సమయాలలో బైక్ పై వెళ్లేవారు అదమరిచి ప్రయాణం చేస్తే ప్రాణాపాయం బారిన పడక తప్ప దన్నారు. పీఆర్ ఏఈ కనీసం పట్టించుకోవడం లేదని బిటి రోడ్ నిర్మాణం సమయంలో కనిపించ లేదని ఆరోపించారు. కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా నిర్మాణం చేయడం వల్ల ఈ పరిస్థితి నెలకొందని అన్నారు.ఇప్పటి కైన అధికారులు చొరవ తీసుకొని రోడ్ మరమ్మతులు చెలని కోరారు.

పదవ తరగతిలో వంద శాతం ఫలితాలు



నవతెలంగాణ-నంగునూరు

పదో తరగతి ఫలితాల్లో నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వంద శాతం పలితాలు సాధించినట్లు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి తెలిపారు. వందశాతం ఫలితాల్లో ఏడుగురు విద్యార్థులు 10జీపీఏ, ఆంక్షాపూర్ 100 శాతం, ముగ్గురు విద్యార్థులు 10 జీపిఏ, రాజగోపాల్ పేట 100 శాతం కాగా ఒక్క విద్యార్థి 10 జీపీఏ సాధించారు. నర్మెట్ట, మగ్దుంపూర్, బద్దిపడగ, గట్లమాల్యాల 100 శాతం ఉత్తీర్ణులయ్యారు. పాలమాకుల ఉన్నత పాఠశాలలో ఒక్క విద్యార్థి పెయిల్ అయ్యాడు, టీఎస్ఎంఎస్ ఆక్కెనపల్లి 100 శాతం. 7 గురు విద్యార్థులు10 జీపీఏ సాధించారు, కేజీబీవీ 100 శాతం ఫలితాలు సాధించారు. 387 మొత్తం విద్యార్థులకు గాను 386 మంది పాస్ కాగా ఒక్క విద్యార్థి ఫెయిల్ అయినట్లు తెలిపారు.

నవతెలంగాణ-సిద్దిపేట

బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాలలో జిల్లాలో విద్యార్థులు 13985 మంది ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో 98.65 శాతంతో రెండవ స్థానంలో నిలిచారు. జిల్లావ్యాప్తంగా 14177 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 13985 మంది ఉత్తీర్ణత సాధించారు. గత సంవత్సరం కంటే 1.4 శాతం ఎక్కువగా ఉత్తీర్ణత సాధించినప్పటికీ రాష్ట్రంలో సిద్దిపేట జిల్లా రెండో స్థానంతో సరిపెట్టుకుంది. జిల్లావ్యాప్తంగా బాలురు 7053 మంది పరీక్ష రాయగా 6927 ఉత్తీర్ణతతో 98.21 శాతం ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 7124 మంది పరీక్ష రాయగా 7058 మంది ఉత్తీర్ణతతో 99.07 శాతం ఉత్తీర్ణత సాధించారు. పది ఫలితాలలో కూడా బాలికలే తమ సత్తాను చాటారు. గత సంవత్సరం 10 ఫలితాలలో జిల్లా రాష్ట్ర స్థాయిలో జిల్లా మొదటి స్థానంలో నిలువగా, ఈసారి కూడా జిల్లా మొదటి స్థానంలో నిలపాలని మంత్రి హరీశ్ రావు, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ విద్యాశాఖ అధికారులతో పాఠశాలల ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించినప్పటికీ రెండవ స్థానం లో జిల్లా నిలిచింది.

అర్హులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

- డబల్ బెడ్ రూమ్ సమగ్రంగా సర్వే నిర్వహించాలని 15న కలెక్టర్ ముట్టడి
- డబల్ బెడ్ రూమ్ సాధన కమిటీ నిర్ణయం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో అర్హులందరికీ డబల్ బెడ్ రూమ్‌లు ఇవ్వాలని సమగ్రంగా సర్వే నిర్వహించి పేదలందరికీ న్యాయం చేయాలని డబల్ బెడ్ రూమ్ సాధన కమిటీ ఆధ్వర్యంలో 15న కలెక్టర్ కార్యాలయం ముట్టడి నిర్వహించనున్నారు. బుధవారం.డబల్ బెడ్ రూమ్ సాధన కమిటీ ఐటీసీలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ సందబోయిన బోయిన ఎల్లయ్య మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సర్వే నిర్వహించకుండా ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు. అనర్హులకు డబల్ బెడ్ రూమ్ ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. గతంలో స్వతంత్రంగా ఇచ్చిన 2300 ఇండ్ల సర్టిఫికెట్ రద్దు చేసి పది సంవత్సరాల తర్వాత కేవలం 1150 మందిని ఎంపిక చేయడం సరైన విధానం కాదని అన్నారు. గ్రామాల్లో పని లేక పట్టణాలకు వలస వెళుతున్న క్రమంలో గత 20 సంవత్సరాల పైబడి పట్టణంలో నివాసం ఉంటున్న వారికి ఇండ్లు లేవన్నారు. అద్దెలకు ఉంటూ అడ్డా పని బీడీ ,ఆటో కార్మికులుగా పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారన్నారు. సొంతిల్లు ఉన్నవారికి 40 శాతం మందికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎంపిక జరిగిందని అన్నారు. ప్రభుత్వం మళ్లీ సర్వే చేయడం లేదని పేద ప్రజలను మోసం చేస్తుందన్నారు రీ సర్వే చేయకపోతే అర్హులందరితో పోరాటం చేస్తామని ఇండ్లు రాని వారందరూ కలిసి రావాలని కోరారు. 15న కలెక్టరేట్ కార్యాలయం ముట్టడి జయప్రదం చేయాలని కోరారు. తదనంతరం భవిష్యత్ కార్యాచరణ రూపొందించి ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేస్తామని ప్రభుత్వానికి తెలిపారు. కార్యక్రమంలో పద్మ, జ్యోతి ,కవిత మహేందర్, నర్సింలు, శ్రీనివాస్, బాశయ్య లక్ష్మి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

పరిమితికి మించి వాహనాలు నడపొద్దు

నవతెలంగాణ-నారాయణఖేడ్

పరిమితికి మించి వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్య తీసుకుంటామని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ లావణ్య హెచ్చరించారు. ఆర్టీసీ ఖేడ్ డిపో మేనేజర్ మల్లేశయ్య ఆధ్వర్యంలో బుధవారం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం కండక్ట్ చేశారు. పరిమి తికి మించి ప్యాసింజర్లతో వాహనాలు నడుపుతూ.. ప్రయా ణీకుల ప్రాణాలతో ఆటో డ్రైవర్లు చెలగాటమాడు తున్నారన్నారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించ వద్దన్నారు. జహీరాబాద్ రోడ్లో ప్రతి 45 నిమిషాలకు ఒక బస్సు ఉందని.. ప్రజలు ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణం చాలని ఎంవీఐ లావణ్య సూచించారు. ఈ సందర్భంగా బుధవారం



లారీలు, తుఫాన్లు, ఓమ్నిలు, ఆటోలు దాదాపు 25 బండ్లు చెక్ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఓ పాండు, ఎస్‌డీఐ భాస్కర్, యస్‌ఐ శివకుమార్, ఆర్టీసీ సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ మండలంలో 97శాతం పై చిలుకు ఉత్తీర్ణత

నవతెలంగాణ-జహీరాబాద్

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో జహీరాబాద్ మండలంలో 97 శాతం పై చిలుకు శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ బసవరాజ్ తెలిపారు. మండలంలో మొత్తం 2456 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 2400 మంది పాసయ్యారన్నారు. 56 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారన్నారు. ఇందులో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 51 మంది కాగా.. ప్రైవేట్ పాఠశాలలకు చెందిన వారు ఐదుగురు ఉన్నారన్నారు. మొగుడంపల్లి మండలంలో 219 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 212 మంది విద్యార్థులు పాసయ్యారు. ఏడు మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు.

ఆదిత్య రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న తన్వీర్

నవతెలంగాణ-జహీరాబాద్



బీజేపీ సీనియర్ నాయకులు సుధీర్ బండారి కుమారుడు ఆదిత్య రిసెప్షన్ మంగళశారం రాత్రి జహీరాబాద్‌లోని ఎస్ కన్వెన్షన్‌లో జరిగింది. ఈ వేడుకలో రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యులు మహమ్మద్ తన్వీర్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. సుధీర్ బండారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొగుడంపల్లి జెడ్పీటీసీ అరుణ విజయమోహన్ రెడ్డి, సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి, యువనాయకులు గోవర్ధన్‌రెడ్డి, నవీద్, ముదశీర్ పాల్గొన్నారు.

వివాహ వేడుకలో పాల్గొన్న సంజీవరెడ్డి



నవతెలంగాణ-నారాయణఖేడ్

నియోజకవర్గంలోని మనూర్ మండలం దోవుర్ గ్రామానికి చెందిన తెనుగు కృష్ణ కూతురి వివాహ వేడుకలో టీపీసీసీ ఉపాధ్యక్షులు డా.పట్లోల సంజీవరెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయనతోపాటు శంకర్ సెట్, ఫ్లోర్ లీడర్, యూత్ కాంగ్రెస్ నాయకులు జ్ఞానేశ్వర్‌ముదిరాజ్,నగేష్‌ముదిరాజ్ పాల్గొన్నారు.

అయ్యప్ప గుడికి విరాళం

నవతెలంగాణ-జిన్నారం



మండలంలోని ఊట్ల గ్రామంలో నూతన అయ్యప్ప దేవాయానికి రూ.5000, విరాళాన్ని బుధవారం ఊట్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జింకల మధు ముదిరాజ్ సర్పంచ్ ఆంజనేయులు బృందానికి అందించారు. ఆధ్యాత్మిక పరమైన ఈ గొప్ప కార్యక్రమంలో భాగస్వామిని కావడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఊట్ల సర్పంచ్ కొరివి ఆంజనేయులు, మాజీ సర్పంచ్ జింకల శివరాజ్,బోగురి రాజు, బోగురి వీరేష్ ,బత్తుల మహేష్,కప్పరి విట్టు,మంగలి శ్రీకాంత్,బోగురి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

అల్గోల్ మైనార్టీ బాలుర విద్యార్థుల విజయకేతనం



నవతెలంగాణ-జహీరాబాద్

మండలంలోని అల్గోల్ గ్రామంలో గల మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు బుధవారం వెలువడిన పదో తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జె రాములు, కళాశాల ప్రిన్సిపాల్ జమీల్‌లు తెలిపారు. విద్యార్థి ఎండి అస్లం 9.7 జీపీఏ సాధించి మొదటి స్థానంలో నిలిచాడన్నారు. ఈ విజయానికి తోడ్పడిన ఉపాధ్యాయ బృందాన్ని, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. తమకు ప్రతిక్షణం ప్రోత్సహిస్తూ నాణ్యమైన విద్యను అందించడానికి వెన్నుతట్టి మార్గ నిర్దేశం చేస్తున్న అకాడమిక్ బృందానికి ఆర్‌ఎల్‌సిడి నరసింహా, మైనారిటీ గురుకుల విద్యాసంస్థల కార్యదర్శి బి.షఫీ ఉల్లాకు ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలిపారు.

ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-జోగిపేట



డీసీసీబీ బ్యాంకు ఆధ్వర్యంలో పీఎం జెజెబివై, పీఎంఎస్‌బివై ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ బ్యాంక్ రికవరీ ఆఫీసర్ రమేష్ సూచించారు. బుధవారం మండల పరిధిలోని సంగుపేట గ్రామంలో జోగిపేట డీసీసీబీ బ్యాంకు ఆధ్వర్యంలో జన సురక్ష సంతృప్తిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇన్సూరెన్స్ చేసుకున్నట్లయితే రైతులకు ప్రజలకు ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు.ఫీల్డ్ ఆఫీసర్ అభిషేక్, ఎఫ్ఎల్సి బుచ్చయ్య పాల్గొన్నారు.

మైనార్టీ గురుకుల పాఠశాలలో 98శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-జహీరాబాద్

పదో తరగతి ఫలితాల్లో తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాల బాలికలు(1) అల్లోల్ బుచినెల్లి విద్యార్థినులు 98శాతం ఉత్తీర్ణత సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ రేచల్ తెలిపారు. ఆఫ్రాబేగం 9.8, బుష్రా ఫిర్దోస్ 9.5, నూరుల్ ఫైజ్ 9.5, అక్షయ 9.5, ఆయేషా బేగం 9.3, సుమయ్య 9.0, బి గాయత్రి 9.0, ఎస్ హరిణి 9.0 జీపీఏ సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ విజయానికి కృషి చేసిన టీచర్లు, ఆర్‌ఎస్ నరసింహ, మైనారిటీ గురుకుల విద్యాసంస్థల కార్యదర్శి బి.షఫీ ఉల్లాకి కృతజ్ఞతలు తెలిపారు.

చెట్లపోతారంలో కంటి వెలుగు ప్రారంభం



నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని గడ్డపోతారం గ్రామపంచాయతీ పరిధిలో గల చెట్లపోతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంటి వెలుగు శిబిరాన్ని బుధవారం స్థానిక సర్పంచ్ పులిగిల్ల ప్రకాశం చారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంపూర్ణ అంధత్వ నిర్మూలన కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు.బీ శిబిరాల్లో ఉచితంగా పరీక్షించడమే కాకుండా.. ఉచితంగా కండ్లద్దాలను కూడా ఇస్తారన్నారు. కాబట్టి 18 ఏండ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈనెల 28 వరకు ఈ శిబిరం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జనాబాయి, ఉపసర్పంచ్ మమత పెంటేష్, ఈవో నరేష్ బాబు, డాక్టర్ శ్రీలత, డాక్టర్ సంగమేశ్వర్, వార్డు సభ్యులు నర్సింగారావు, రాములు, వీరేశం గౌడ్, మాణిక్యరావ్, శ్రీనివాస్ చారి, ఫక్రుద్దీన్, ఆశా వర్కర్లు, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పదిలో మండల విద్యార్థులకు మంచి ఫలితాలు

నవతెలంగాణ-న్యాల్‌కల్



మండలంలోని ప్రభుత్వ పాఠశాల మిర్జాపూర్ (బి)లో 96శాతం, రేజింతల్‌లో 100 శాతం, హద్నూర్ 96 శాతం, మెటల్‌కుంటలో 100శాతం, మామిడ్గిలో 96శాతం, న్యాల్‌కల్‌లో 90 శాతం, చాల్కిలో 100శాతం, చికుర్తిలో 86 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈఓ మారుతి రాథోడ్ తెలిపారు. 393 విద్యార్థులు పరీక్షలు రాయగా.. 373 పాస్ అయ్యారన్నారు. మిర్జాపూర్ (బి) పాఠశాల విద్యార్థి సాయికుమార్, అల్తాఫ్ 100 శాతం ఉత్తీర్ణత సాధించార న్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

జేపీఎస్‌ల సమ్మెకు నగేష్ సెట్కార్ మద్దతు

నవతెలంగాణ-నారాయణఖేడ్

జూనియర్ పంచాయతీ కార్యదర్శి రవికుమార్ ఆధ్వర్యంలో మండలం కేంద్రంలో జేపీఎస్‌లు చేస్తున్న శాంతియుత నిరాహార దీక్షకు సీనియర్ కాంగ్రెస్ నాయకులు నగేష్ శెట్కార్ బుధవారం మద్దతుగా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2018 లో ప్రభుత్వం మూడేండ్ల రిక్రూట్మెంట్ అని జీఓ విడుదల చేసి.. నాలుగేండ్లు గడిచినా రెగ్యులరైజ్ చేయకపోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి.. వారిని రెగ్యులరైజ్ చేయాలని.. లేని ఎడల పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శంకర్‌గౌడ్, దేవదాస్ సాయిలు, చాంద్ తదితరులు పాల్గొన్నారు.

ఫారుక్ తల్లి పార్థివదేహానికి నివాళ్లు..



నవతెలంగాణ-నారాయణఖేడ్

పట్టణానికి చెందిన మైనార్టీ నాయకుడు ఫారుక్ తల్లి మృతి చెందింది. ఈ విషయం తెల్సుకున్న డీసీసీ జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్‌రెడ్డి, మైనార్టీ నాయకులు వైద్ బుధవారం నారాయ ణఖేడ్ పట్టణంలోని దర్గా మసీదులో ఆమె పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డిలోని పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో గల జనప్రియ హోటల్ వెనకాల ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్టు సంగారెడ్డి రూరల్ సీఐ రూరల్ శివలింగం తెలిపారు. మృతుని వయస్సు 35 నుంచి 45 ఏండ్ల వరకు ఉంటుందొచ్చని తెలిపారు. శవం పైన పింకు, తెలుపు రంగు లైనింగ్ చెక్‌షర్ట్, తెల్లని డ్రాయర్, నలుపు రంగు పాయింట్, మల్టీపుల్ కలర్ రెండు వరుసల మొలతాడు ఉన్నదన్నారు. ముఖం ఉబ్బి ఉన్నదని.. శవాన్ని ప్రభుత్వ ఆసుపత్రి సంగారెడ్డి మార్చురీలో భద్రపరచామన్నారు. ఎవరైనా గుర్తుపడితే ఎస్‌హెచ్ఓ 8712656 746, సిఐపి 8712656719, రూరల్ పోలీస్ స్టేషన్ 8919785080లకు తెలపాలన్నారు.

జిన్నారం కేజీబీవీలో ఇంటర్‌లో 80 శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-జిన్నారం





మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యా లయం కళాశాలలో ఇంటర్మీడియట్‌లో 80 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు కళాశాల స్పెషల్ ఆఫీసర్ కవిత తెలిపారు. ఇంటర్ బైపీసీ రెండో సంవత్సరం ఫలితాల్లో 79శాతం మొదటి సంవత్సరం ఫలితాల్లో 76శాతం ఉత్తీర్ణత నమోదు అయిందన్నారు. రెండో సంవత్సరం బైపీసీలో అత్యధికంగా 903 మార్కులు, ఎంపీసీలో సిహెచ్ నికితకి 856 మార్కులు వచ్చాయన్నారు. అలాగే ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో అంజలి 439, మొదటి సంవత్సరం బైపీసీలో ఎస్.నందిని 339 మార్కులు సాధించారన్నారు.

టీటీడబ్ల్యూ ఆర్ఎస్ కళాశాలలో...

మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన బాలుర గురుకుల కళాశాలలో ఫలితాల్లో రాహుల్ 964 మార్కులు, శ్రీనివాస్ 925 మార్కులు సాధించినట్టు ప్రిన్సిపల్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో 50శాతం ఉత్తీర్ణత నమోదు అయిందన్నారు. మొదటి సంవత్సరంలో మొత్తం 62 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 49 మంది ఉత్తీర్ణత సాధించగా.. 13 మంది విద్యార్థులు ఫెయిల్ అయి నట్టు తెలిపారు. ఇంటర్మీ డియట్ రెండో సంవత్సరంలో మొత్తం 74 మంది విద్యార్థు లు పరీక్షలు రాయగా 50శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. అందులో 34 మంది విద్యార్థులు ఉత్తీ ర్ణులు కాగా మరో 34 యింది విద్యార్థులు ఫెయిల య్యార న్నారు. అలాగే జిన్నారంలోని ప్రభుత్వ జూనియర్ కళాశా లలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 55శాతం ఫలితాలు సాధించినట్టు ప్రిన్సిపల్ నాగమణి తెలిపారు. ఇంటర్ ద్వితీ య సంవత్సరం బైపీసీలో వైష్ణవి 929 మార్కు లు, శిరీష 928 మార్కులు భవాని 915 మార్కులు సాధిం చారన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం సీఈసీలో శివాని 337 మార్కులు, ఎంపీసీలో సంధ్య 328 మార్కులు బైపీసీలో నిరోషా 308 మార్కులు సాధించినట్టు ప్రిన్సిపల్ నాగమణి తెలిపారు.

హద్నూర్ పోలీస్ స్టేషన్ సందర్శించిన డీఎస్పీ

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని హద్నూర్ పోలీస్ స్టేషన్‌ను జహీరాబాద్ డీఎస్పీ రఘు బుధవారం తనిఖీ చేశారు. రూరల్ సర్కిల్ పరిధిలో క్రైమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఎప్పటికప్పుడు పోలీసులు పర్యవేక్షించాలన్నారు. కేసులు పెండింగ్ లేకుండా చూడాలన్నారు. జహీరాబాద్ రూరల్ సీఐ నోముల వెంకటేశం, హద్నూర్ ఎస్సై వినయ్‌కుమార్, రాజేందర్ రెడ్డి, ఏడుకొండలు పోలీస్ ఉన్నారు.

జిల్లాను 3వ స్థానంలో నిలిపిన

ఉపాధ్యాయులు, విద్యార్థులకు అభినందనలు

నవతెలంగాణ-సంగారెడ్డి

బుధవారం విడుదలైన 10వ తరగతి ఫలితాల్లో రాష్ట్రంలోనే సంగారెడ్డి జిల్లా 3వ స్థానంలో నిలిచినందుకు.. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, అధికారులకు టీఎస్‌యూటీఎఫ్ నాయకులు అభినందనలు తెలిపారు. మంచి ఫలితాల సాధన కోసం రాష్ట్రంలో మొదటి స్థాన మే టార్గెట్‌గా పెట్టుకొని జిల్లా కలెక్టర్ శరత్ రూపొందించిన స్పెషల్ ప్లాన్.. అధికారుల పర్య వేక్షణ, ముఖ్యంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు దాన్ని పకడ్బందీగా అమలు చేయడంతో మంచి ఫలితం వచ్చిందన్నారు. ఈ ఫలితాల సాధనలో ముఖ్య భూమిక పోషించిన జిల్లా కలెక్టర్‌కి, అధికారులకు, ప్రధానో పాధ్యాయు లకు, విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) సంగారెడ్డి జిల్లా శాఖ పక్షాన ప్రత్యేక అభినందనలు తెలిపారు. టీఎస్ యుటిఎఫ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కే.అశోక్, ప్రధాన కార్యదర్శి బి. సాయిలు, జిల్లా కోశాధికారి పి. శ్రీనివాసరావు లు తెలిపారు

శాంతినికేతన్ పాఠశాలలో 100శాతం ఉత్తీర్ణత



నవతెలంగాణ-జహీరాబాద్

పదో తరగతి ఫలితాల్లో జహీరాబాద్ పట్ట ణంలోని శాంతినికేతన్ పాఠశాలలో 43 మంది విద్యార్థులు పాసై 100 శాతం ఉత్తీర్ణత సాధిం చారని పాఠశాల ప్రిన్సిపాల్ విఠల్ తెలిపా రు. సౌమ్య 9.7 జీపీఏతో అత్యధిక మార్కులు సాధించిందన్నారు. అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు సహకారంతోనే ఇది సాధ్యమైందన్నారు.

క్రైం వార్తలు...

ఉరేసుసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-పటాన్‌చెరు

భార్యతో గొడవపడిన ఓ భర్త ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీకాకుళం జిల్లాకు చెందిన బెజ్జాపురం మధు (32) పాశమైలారంలో గ్రాండ్ ఫార్మా కంపెనీలో పని చేస్తూ.. తన భార్యతో కలిసి ఇస్నాపూర్ లో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నాడు. అయితే వారి మధ్య సంసార విషయంలో గొడవలు రావడంతో మంగళవారం రాత్రి మధు ఆత్మహత్య చేసుకున్నాడు.

తల్లితో సహా ఇద్దరు కూతుర్లు అదృశ్యం

నవతెలంగాణ-పటాన్‌చెరు



పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని ఇంద్రేశం గ్రామానికి చెందిన భారత కవి సుధాకర్, జ్యోతి దంపతుల మధ్య ఈనెల 6న గొడవ జరిగింది. తర్వాతి రోజు ఉదయం సుధాకర్ పని నిమిత్తం బయటకు వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చేసరికి తన జ్యోతి, వారి ఇద్దరి కూతుర్లు సుజాత (9), అక్షిత (6) ఇంట్లో కనిపించలేదు. దీంతో సుధాకర్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ దుర్గయ్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

ప్రతి రైతు ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం



నవతెలంగాణ- గజ్వేల్

ప్రతి రైతు ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని గజ్వేల్ మండలం బూరుగుపల్లి సర్పంచ్ వంటేరు విజయవర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం గజ్వేల్ మండలం బురుగుపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల పండించిన పంటలను గిట్టుబాటు ధర కల్పిస్తున్నారన్నారు. రైతాంగ సంక్షేమ సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ అబ్దుల్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు గ్రామస్తులు రైతులు తదితరులు ఉన్నారు.

జగదేవపూర్ హనుమాన్ ఆలయంలో భక్తులకు భిక్ష



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేపూర్ మండల కేంద్రంలో గల ఆంజనేయస్వామి ఆలయంలో ఇండియన్ పెట్రోల్ పంప్ యజమాని పనుగట్ల సాగర్ గౌడ్ తన సొంత ఖర్చులతో భిక్ష, ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలేశం గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, బిఅరెస్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ , ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు కిరణ్ గౌడ్, స్థానిక ఎంపిటిసి కొత్త కవిత శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ కర్ణాకర్, బిఅరెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నాగరాజు బిఅరెస్ ఉపాధ్యక్షుడు బండ శ్రీను తదితరులు ఉన్నారు.

మక్కల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీపీ లకావత్ మానస



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

రైతులు మక్కల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని హుస్నాబాద్ ఎంపీపీ లతావత్ మానస అన్నారు. హుస్నాబాద్ మండలంలోని వంగ రామయ్య పల్లిలో సర్పంచ్ వంగ విజయలక్ష్మితో కలిసి ఎంపిపి మానస సుభాష్, మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజిని తిరుపతిరెడ్డి ప్రారంభించారు. మక్కల కొనుగోలులో రైతులు ఎలాంటి ఇబ్బందులు పడవద్దని ఎంపీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో పోతారం సర్పంచ్ బత్తిని సాయిలు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వంగ వెంకట్రాంరెడ్డి, పొన్నబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులకు జెడ్పీటీసీ మద్దతు



నవతెలంగాణ-మద్దూరు

సిద్దిపేట జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు మద్దూరు జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషనరీ పీరియడ్ అయిపోయి మూడు నెలలు అవుతున్నా ఇప్పటివరకు వారిని రెగ్యులర్ చేయకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పట్ల నిర్లక్ష్యం వీడి వెంటనే వారిని రెగ్యులర్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జాలపల్లి ఎంపీటీసీ చెట్కూరి కళ్యాణి కమలాకర్ యాదవ్ జిల్లా నాయకులు మార్క సతీష్ యువజన కాంగ్రెస్ నాయకులు మజర్ మాలిక్ నాచగోని రాజలింగం గౌడ్ గోవర్ధన్ రెడ్డి సత్తయ్య సాంబమూర్తి పాల్గొన్నారు

బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్‌గా జేరిపోతుల శ్రీనివాస్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



బీజేవైఎం హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్‌గా జేరిపోతుల శ్రీనివాసును నియమిస్తూ బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొంగోని సురేష్ గౌడ్ నియామక పత్రాన్ని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా జేరిపోతుల శ్రీనివాస్ మాట్లాడుతూ హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్‌గా నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్ రెడ్డి, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగా డి కృష్ణారెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, బీజేవైఎం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బొంగోని సురేష్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

గజ్వేల్ నుంచి గద్దర్ పోటీని స్వాగతిద్దాం

- డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి రానున్న ఎన్నికలలో ప్రజా యుద్ధ నౌక గద్దర్ పోటీ చేయడానికి ముందుకు రావడం పట్ల ప్రతి ఒక్కరూ స్వాగతించాల్సిన అవసరం ఎంతో వుందని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. బుధవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గజ్వేల్ ప్రాంతంలోనే పుట్టి పెరిగిన గద్దర్ పోటీ చేస్తే ప్రజలు మరింత చైతన్యవంతులవుతారని ఆయన పేర్కొన్నారు. ప్రజా సమస్యలు తెలిసిన ప్రజా గాయకుడు ఇలాంటి వ్యక్తి ఎన్నికల రంగంలో అడుగుపెడితే మరింత చైతన్యం వస్తుందన్నారు. స్వతంత్రంగా గద్దర్ పోటీ చెస్తే ఆయన విజయం కోసం ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్ల శంకర్, రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి,రాష్ట్ర ఉపాధ్యక్షులు దుబాషి సంజీవ్,ముత్యాల భూపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు,రాజు తదితరులు పాల్గొన్నారు.

15న సీఎం కప్ క్రీడల నిర్వహణ

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈ నెల 15 నుంచి 17 వరకు సీఎం కప్ క్రీడలు నిర్వహిస్తున్నట్టు ఎంపీపీ నిర్మల తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సీఎం కప్ క్రీడల నిర్వహణపై ఎంపీపీ నిర్మల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి కమిటీ సభ్యులను ఏర్పాటు చేశారు. అథ్లెటిక్స్, కబడ్డీ,కోకో,వాలీబాల్ (పురుషులు,మహిళలు),ఫుట్ బాల్(పురుషులు) క్రీడల్లో పాల్గొనాలనే ఆసక్తి కలిగి 15 నుంచి 36 సంవత్సరాల వయస్సుగల వారు నేటి నుంచి ఎంపీడీఓ కార్యాలయంలో వివరాలు నమోదు చేసుకోవాలని ఎంపీపీ తెలిపారు. క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను జిల్లా,రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక నిర్వహిస్తారని ఎంపీపీ సూచించారు. ఎంపీడీఓ దమ్మని రాము,ఎస్ఐ ప్రవీణ్ రాజు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

- సర్పంచ్ అయ్యగారి నర్సింలు

నవతెలంగాణ-దౌల్తాబాద్

ఇటీవల హైమద్ నగర్ బస్ స్టాప్‌లో గుండె పోటుతో మృతి చెందిన మాజీ వార్డు సభ్యులు ముత్యాల రామచంద్రయ్య కుటుంబానికి సూరంపల్లి సర్పంచ్ ఆదేశాల అనుసారం ఆయన అనుచరులు 5000 రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సూరంపల్లి నర్సింలు మాట్లాడుతూ గతంలో సూరంపల్లి గ్రామపంచాయతీ మధిర గ్రామమైన ముత్యంపేట గ్రామానికి చెందిన ముత్యాల రామచంద్రయ్య మరణించిన విషయం బాధాకరమన్నారు. ఆ కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని వారు తెలిపారు.

ప్రారంభమైన హనుమాన్ విగ్రహా ప్రతిష్ఠ మహోత్సవాలు



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ గ్రామములో శ్రీ సంకట విమోచన హనుమాన్ దేవాలయంలో కృష్ణ శిలతో రూపుదిద్దుకున్న శ్రీ సంకట విమోచన హనుమాన్ విగ్రహప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఉదయం గణపతి పూజ, పుణ్యాహ వచనము, పంచగవ్య ప్రాశాస దీక్ష దారణ,అఖండ దీప స్థాపనము,అంకురార్పణ, యాగశాల ప్రవేశము, మాతృ కాది మంటప సంస్కారము, అగ్ని ప్రతిష్ఠ, ఆవాహిత స్థాపిత దేవత పూజ, కలశస్థాపన కుండ సంస్కారము అగ్ని ప్రతిష్ఠ ఆవాహిత స్థాపిక దేవత పూజ, సాయంత్రం ప్రదోషకాల పూజ,జలాధివాసము, అవనము, మంగళహారతి, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలను పురోహితులు అప్పాల మాధవ శర్మ, బావానంద శర్మ,కార్తీక్ శర్మ అధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, ఎంపీటీసి సాయిరెడ్డి చైతన్య శంకర్ రెడ్డి, రంగనాయక స్వామి ఆలయ చైర్మన్ టి.బిక్షపతి, అత్మకమిటి డైరెక్టర్ యావగారి సంతోష్ రెడ్డి, నాయకులు మొర్సు కర్ణాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,సాయిని మహేష్, సుధాకర్ రెడ్డి, అజయ్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, సతీష్ గౌడ్, గ్రామస్థులు, తదితరులున్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలం బయ్యారం గ్రామంలో బుధవారం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని రైతు సమన్వయ కమిటీ జిల్లా సభ్యులు, బయ్యారం గ్రామ సర్పంచ్ మద్దూరి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణం అనుకులించక రైతులు ఆగం కావద్దన్నారు. తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామని, రైతులు ధైర్యంగా ఉండాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో రైతు సమన్వయ కమిటీ కో- ఆర్డినేటర్ కుమార స్వామి, డైరెక్టర్ అల్లం బాల్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు మద్దూరి రవీందర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు కొలిచెలిమి కుమార్, మండల బి ఆర్ ఎస్, వి అధ్యక్షులు పంగ మోహన్ బాబు, వార్డు సభ్యులు లింగి కనకరాజు, కుమ్మరి రాములు, గ్రామస్థులు



శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశం, ఇంద్ర రెడ్డి, బాలనర్సయ్య, చంద్రం, రాజు, మధు, ప్రశాంత్, బాలయ్య, సురేందర్, అశోక్, కుమార్, రాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

రైతుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని అమ్ముకోవాలని, మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ తెలిపారు. మండల పరిధిలోని శభాష్ గూడెం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో



ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం సర్పంచ్ స్వప్నతో కలిసి ఎంపీపీ ప్రారంభించారు. అదేవిధంగా కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కనకయ్య,ఏపీఎం బాబురావు, సిసి పద్మ,బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గుద్దేటి కనకయ్య, ఏఎన్ఎం రజిత,సీనియర్ నాయకులు బోదాసు రాజు, గజ్జి కనకయ్య, ఆంజనేయులు దుర్గయ్య శ్రీ రాముల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

మతిభ్రమించి మాట్లాడుతున్న మంత్రి

నవతెలంగాణ-గజ్వేల్



మతిభ్రమించి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ ఆరోపించారు. బుధవారం గజ్వేల్ పట్టణంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి తలసాని అహంకారంతో కాంగ్రెస్ పార్టీ నేతలపై విమర్శ చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఉద్యోగాల కోసం నిరుద్యోగులు పోరాటం చేస్తే వారికి అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ నేత లను మంత్రి విమర్శించడం మంచి పద్దతి కాదన్నారు. ప్రజా వ్యతిరేక చర్యలు పాల్పడుతున్న తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పతనం ఖాయమన్నారు. ప్రజాక్షేత్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి పతనం తప్పదు అన్నారు.

రైతు సంక్షేమానికి కేసీఆర్ కృషి

నవతెలంగాణ- గజ్వేల్



రైతు సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ చిటికల మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం గజ్వేల్ మండలం బేజుగమ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం రైతులను ఆదుకుంటున్నదన్నారు. గజ్వేల్ నియోజకవర్గం లో రైతులకు సాగు నీరు అందుతుందన్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెల అండాలు సత్యనారాయణ, ఎంపిటిసి గంగాధర్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వెంగళ స్వామి, ఆత్మ కమిటీ డైరెక్టర్ చిటుకుల మధుసూదన్ రెడ్డి, గ్రామ యూత్ నాయకులు పాల్గొన్నారు

ముత్యాల తలంబ్రాల పంపిణీ



నవతెలంగాణ -గజ్వేల్

శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో బుధవారం భద్రాచల ముత్యాల తలంబ్రాలు జాలిగామ గ్రామంలోని హనుమాన్ స్వాములకు సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భద్రాచల దేవస్థానం ఆయన మన సేవను గుర్తించి మన సంస్థకు తలంబ్రాలు ఇవ్వడం మనందరి అదృష్టం అన్నారు. కార్యక్రమంలో యువ చైతన్య యూత్ అధ్యక్షులు కుమ్మరి సంతోష్,ఆనంద్, చాకలి అశోక్, పాల్గొన్నారు.

దౌల్తాబాద్ తై బజార్, పశువుల సంత వేలం

నవతెలంగాణ - దౌల్తాబాద్



మండల కేంద్రమైన దౌల్తాబాద్ గురువారం వేలం పాట నిర్వహిస్తామని గ్రామ పంచాయతీ కార్యదర్శి సతీష్ అన్నారు. బుధవారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పశువుల సంతా వేలంపాట కనీసం పాట 1,57, 500 రూపాయలు, తైబజార్ కనీసం పాట మూడు లక్షల 75 వేల100 రూపాయల వేలం పాలో పాల్గొని ఆసక్తిగల వ్యక్తులు పదివేల రూపాయల డిపాజిట్ చేసి మిగ తా రూపాయలను 9 పర్యాయంలో చెల్లించాలని ఆయన తెలిపారు.

బ్రమ్మన బంజేరుపల్లిలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం

నవతెలంగాణ-తొగుట



కంటి లోపాలను సరి చేసేందుకు కంటి వెలుగు ఉపయోగ పడుతుందని సర్పంచ్ మద్దూరి రాము లు పేర్కొన్నారు. మల్లన్నసాగర్ ముంపు గ్రామం ఆర్ అండ్ ఆర్ కాలనీ బ్రమ్మన బంజేరుపల్లి గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని వైద్య సిబ్బందితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి సమస్యతో చాలా మంది పేద ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారని తెలిపారు.అలాంటి ప్రజలకు సహకరించేం దుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమం సీఎం కేసీఆర్ ఏర్పాటు చేశారని అన్నారు.ఆర్ అండ్ ఆర్ కాలనీలో నివాసం ఉండే గ్రామ ప్రజలు,18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు శిబిరంలో కంటి పరీక్షలు చేసుకోవాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు ఉన్నారు.

రావురూకులలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

మండల పరిధిలోని రావురూకుల గ్రామంలో బీఆర్ఎస్ నూతన గ్రామ కమిటీని సర్పంచ్ నిరటి కవిత రవీందర్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కుపిరాల నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా బట్టు మహేష్, ప్రధాన కార్యదర్శిగా బట్టు తిరుపతి, కోశాధికారిగా బట్టు బాలకిషన్, బూత్ కన్వీనర్లుగా లక్కర్సు రాజయ్య, పిన్నం బాలకిషన్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ,రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సంజీవ రెడ్డి,శ్రీధర్ రెడ్డి,నాయకులు రాజయ్య, సత్యానందం, ప్రకాష్,బండి స్వామి, బట్టు శ్రీశైలం, మధు, హరికృష్ణ, కొమ్ము రాజు, మధు, దేవరాజు, వెంకటేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలో నేడు సర్వసభ్య సమావేశాన్ని ఉదయం 11 గంటలకు ఎంపీపీ బద్దిపడగా కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్ బుధవారం విలేకరులకు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వసభ్య సమావేశానికి హాజరంగ్ మండల స్థాయి అధికారులు తమ తమ నివేదికలతో హాజరుకావాలని ఆయన కోరారు ప్రజా ప్రతినిధులు సర్వసభ్య సమావేశానికి హాజరుకావాలని ఆయన కోరారు

రైతు హితమే సీఎం కేసీఆర్ ధ్యేయం

- మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య

నవతెలంగాణ-తొగుట

రైతు హితమే సీఎం కేసీఆర్ ధ్యేయమని మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య పేర్కొన్నారు. బుధవారం మండలంలోని లింగంపేట గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రా న్ని సర్పంచ్ మంగ రేణుక నర్సింలుతో కలిసి ప్రారం భించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించడానికె గ్రామ గ్రామాన కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నా మని తెలిపారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొను గోలు కేంద్రాలలో రైతులు ధాన్యం విక్రయించాలని కోరారు. అకాల వర్షాలతో రైతులకు తీరని నష్టం వాటిల్లిందని, నష్ట పోయిన వారికి ఎకరాకు రూ. 10 వేలు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.మండ లంలోని 17 గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రా లు ప్రారంభించామని తెలిపారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, మండల రైతుబంధు అధ్యక్షుడు బోధనం కనకయ్యసర్పంచ్ మంగ రేణుక నర్సింలు, ఉప సర్పంచ్ సుదర్శనం, సొసైటీ, మార్కెట్ కమిటీ



డైరెక్టర్లు యెన్నం మహిపాల్ రెడ్డి, అమీర్, రైతుబంధు అధ్యక్షుడు నర్సాగౌడ్, నాయకులు గొడుగు ఐలయ్య, మంగ యాదగిరి, ధనుంజయ, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

చలో సంగారెడ్డిని విజయవంతం చేయండి

నవతెలంగాణ- గజ్వేల్

టీఎస్పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీకి నిరసనగా సంగారెడ్డిలో నిర్వహించబోయే నిరుద్యోగ మార్చ్ కార్యక్రమానికి గజ్వేల్ నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గజ్వేల్ నియోజకవర్గం బిజెపి కో కన్వీనర్ బండారు మహేష్ అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సబ్బండ వర్గాల ప్రజలు 1400 మంది విద్యార్థుల ప్రాణ త్యాగాల తోటి కొట్లాడి సాధించుకున్న తెలంగాణ కేవలం కల్వకుంట్ల కుటుంబం చేతిలో బందీ అయిందన్నారు. కెసిఆర్ రాష్ట్రంలో ఉన్నటువంటి నిరుద్యోగులకు ఎన్నో హామీలు ఇచ్చి ఎన్నో ఉద్యోగాలు ఇస్తానని ఎన్నికల ముందు మాయమాటలు చెప్పడం తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగం వస్తదన్న ఆశ నమ్మకం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలు ఇస్తది అన్న నమ్మకం లేదన్నారు. ముఖ్యంగా టిఎస్పిఎస్సి పేపర్ లీకేజీ ఏదైతే ఉందో దీనివల్ల సుమారు 30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలు రోడ్డున పడ్డాయి అన్నారు. ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో పగలనకా రాత్రనకా రోజుకు 10 నుంచి 15 గంటలు చదువుతూ ఎగ్జామ్కు ప్రిపేర్ అయితే ఈ అసమర్థ ప్రభుత్వం చేతగాని దద్దమ్మ రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఉండటం వల్ల పేపర్ల లీకేజీలు జరిగి నిరుద్యోగుల జీవితాలు రోడ్డున పడ్డారన్నారు. దీనికోసం నిరసనగా రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ నిరుద్యోగుల పక్షాన నిలబడి నిరుద్యోగులకు న్యాయం జరగాలని న్యాయం జరిగే పోరాటం చేస్తామన్నారు. భారతీయ జనతా పార్టీకి వారికి అండగా ఉంటుందని వారి కోసం పోరాటం చేస్తుందని నిరుద్యోగం మార్చు ద్వారా నిరుద్యోగులకు ఒక భరోసా కల్పించడం కోసం పెడుతున్నటువంటి కార్యక్రమమే నిరుద్యోగ మార్చ్ కార్యక్రమం అన్నారు. రాష్ట్రంలో ముఖ్యంగా గజ్వేల్ నియోజకవర్గం లో ఉన్నటువంటి నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలంటే కెసిఆర్ ఉద్యోగం పీకేస్తే తప్ప



మనకు ఉద్యోగాలు రావన్న విషయాన్ని ప్రతి ఒక్క నిరుద్యోగి గమనించాలన్నారు .అందుకే పెద్ద ఎత్తున రేపు జరగబోయే నిరుద్యోగ మార్చ్ కార్యక్రమానికి గజ్వేల్ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున ప్రతి గ్రామం నుండి ప్రతి మండలం నుండి ప్రతి బూతు నుండి అధిక సంఖ్యలో నిరుద్యోగులు విద్యార్థులు సామాన్య ప్రజానీకం సైతం ఈ నిరుద్యోగ మార్చి కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండల పార్టీ అధ్యక్షులు పంజల అశోక్ గౌడ్ ఉపాధ్యక్షులు రామగిరి నవీన్ కుమార్ సోషల్ మీడియా గజ్వేల్ నియోజకవర్గ కన్వీనర్ ఆనంద సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు ద్వారా కంటి సమస్యలు పరిస్కారం



నవతెలంగాణ-తొగుట

కంటి వెలుగు ద్వారా ప్రజల కంటి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలం లోని లింగాపూర్ గ్రామంలో సర్పంచ్ బిక్కనూరి రజిత శ్రీశైలం, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్యతో కలిసి కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామం లో ఉన్న పేద ప్రజలకు కంటి వెలుగు శిబిరంతో ఎంతో మేలు చేకూరుతుందన్నారు. కంటి పరీక్షలు చేసుకొని వారికున్న కంటి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని దేశంలో ఇతర రాష్ట్రాలలో ముఖ్యమంత్రులు అమలు చేయాలని చూస్తున్నారని మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య అన్నారు. మండలంలో 17 గ్రామ పంచాయతీలు ఉన్నాయని ఇప్పటి వరకు 13 గ్రామ పంచాయతీలలో కంటి వెలుగు పూర్తి అయిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిక్కనూరి రజిత శ్రీశైలం, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి, ఎంపిఓ,వైద్య అధికారి డాక్టర్ రాధకిషన్, డాక్టర్ కిరణ్ కుమారి,హెల్త్ సూపర్‌వైజర్ శ్యామల, పంచాయతీ కార్యదర్శి రాములు, ఏ ఎన్ ఎం లక్ష్మీ,హెల్త్ అసిస్టెంట్ రాములు, అంగన్వాడీ టీచర్లు దేవమ్మా బాలమని, ఆశా కార్యకర్తలు శారదా, సునంద, భాగ్యలక్ష్మి, యాదమ్మ, వినోద,ఐకెపి సిఏలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పదిలో మంచి ఫలితాలు

- ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి



నవ తెలంగాణ- గజ్వేల్

ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదలైన సందర్భంలో విద్యార్థిని విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నట్లు మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. బుధవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని క్యాసారం గ్రామం చెందిన పుల్ల సంధ్యకు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ ఫలితాలు స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించిందని మా గ్రామానికి రాష్ట్రస్థాయి గౌరవం దక్కిందన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులు మంచి ఫలితాలు విజయాలు పొందినట్లు ఆయన చెప్పారు. విద్యార్థుల ప్రతిభ పరీక్షల్లో తేలిపోయిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న విద్యా సేవలు అమోఘం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం ప్రత్యేక తరగతులు నిర్వహించడం ఫలితాలకు దోహద పడ్డాదన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన ఫలితాలు సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పిల్లల చదువులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం వల్లే మంచి మార్కులు సాధించినట్లు ఆయన చెప్పారు. సందర్భంగా పుల్ల సంధ్యకు ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి సతీమణి రమాదేవి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, కోట స్వామి పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె విరమణ



నవతెలంగాణ-బెజ్జంకి

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గత 5 రోజులుగా చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం విరమించారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి నిరవధిక సమ్మెపై సానుకూలంగా స్పందించడంతో రాష్ట్ర పంచాయతీ కార్మికుల కమిటీ అధేశానుసారం సమ్మె విరమిస్తున్నట్టు మండలాధ్యక్షుడు బోనగిరి లక్ష్మన్ తెలిపారు. అనంతరం సమ్మె విరమణ పత్రం ఎంపీడీఓ దమ్మని రాముకు పంచాయతీ కార్మికులు అందజేశారు. ఎంపీఓ విష్ణు వర్ధన్,అయా గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

నర్సాయపల్లిలో ఆంజనేయస్వామి ఐదో వార్షికోత్సవం

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని నర్సాయపల్లి గ్రామంలో ఆంజనేయస్వామి ఐదో వార్షికోత్సవ సందర్భంగా రేబర్తి పిఎసిఎస్ మాజీ చైర్మన్ కామీడీ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో హెూమం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆలయంలో హెూమం నిర్వహించామన్నారు. అన్ని గ్రామాలలోని హనుమాన్ భక్తులకు నర్మెట పిఎసిఎస్ మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి సరిత దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఆంజనేయస్వామి ఐదవ వార్షికోత్సవానికి మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి సర్పంచ్ బద్దిపడగా లలిత కృష్ణారెడ్డిలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

వివాహానికి హాజరైన ఎమ్మెల్యే రసమయి



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామ సర్పంచ్ ముక్కీస తిరుపతి రెడ్డి కుమార్తె వివాహానికి బుధవారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మండల, గ్రామ బీఆర్ఎస్ నాయకులు అయన వెంట ఉన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల పరిధిలోని దౌల్తాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని బుధవారం స్థానిక సర్పంచ్ కలాలి చిత్తారి గౌడ్ ప్రారంభించారు. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏ ఒక్కరూ నిర్లక్ష్యం చేయరాదని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, ఆశ వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

రేబర్తిలో ప్రారంభమైన బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం

నవ తెలంగాణ-మద్దూరు



మండలంలోని రేబర్తి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు ఊరేగింపుగా బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని జలకడవులతో బొడ్రాయికి జలాభిషేకం చేశారు. అనంతరం బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమానికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాంపల్లి సవిత, చంద్రశేఖర్ దేశ గురువు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

పేట్రేగి పోతున్న మట్టి మాఫియా

- టీఎస్ఐఐసి భూముల్లో నుండి దర్జాగా మట్టి అక్రమ రవాణా
- టీఎస్ఐఐసి అధికారుల కనుసన్నల్లోనే మట్టి రవాణా
- పెద్ద మొత్తంలో దబ్బులు ముట్ట చెప్పినట్టు గ్రామస్థుల ఆరోపణ





నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

పరిశ్రమల ఏర్పాటు పేరుతో అక్రమ మట్టి వ్యాపారులు పెద్ద ఎత్తున రవాణ చేపడుతన్నారు. అడ్డు అదుపులేకుండా రాత్రి వేళల్లో పదుల సంఖ్యలో టిప్పర్ల ద్వార మట్టిని తరలిస్తున్నారు. టీఎస్ఐఐసి ద్వార పరిశ్రమలకు కేటాయించిన భూముల్లోనే అక్రమంగా మట్టిని తరలిస్తున్నా అటు టీఎస్ఐఐసి అధికారులు కన్నెత్తి కూడా చూడకపోవడం, దాంతో పాటు అక్రమ మట్టి వ్యాపారులు టీఎస్ఐఐసి అధికారులకు పెద్ద ఎత్తున ముట్టజెప్పినట్లు గ్రామస్థులు ఆరోణలు చేస్తున్నారు. దానికి తోడు అధికారుల అండదండలు ఉండడంతో మట్టి మాఫియా వ్యాపారులు పేట్రేగిపోతున్నారు. మట్టిని అడ్డుకునేందుకు ప్రయత్న చేస్తున్న గ్రామస్థులుపై వ్యాపారులు భౌతిక దాడులకు దిగుతున్నారు, ఇప్పటి వరకు రెండు గ్రామాల్లో ఇద్దరిపై దాడులకు పాల్పడడంతో కేసులు కూడా నమోదైనట్టు అలాంటి వారిపై అటు పోలీసులు కానీ రెవెన్యూ



అధికారులు కానీ చర్యలు తీసుకున్న దాఖలాలు కనబడడంలేదని గ్రామప్రజలు ఆరోపనలు చేస్తున్నారు. మనోహరాబాద్ మండలం కొండాపూర్ గ్రామ శివారులో టీఎస్ఐఐసి ద్వార పరిశ్రమల ఏర్పాటుకు భూములను కేటాయించారు. దాంతో మట్టి అవసరం ఉండడంతో కొందరు మాఫియాగా ఏర్పడి రాత్రి వేళల్లో అక్రమ రవాణా చేపట్టారు. దాంతో కొందరు మట్టిని అడ్డుకునే ప్రయత్నం చేయడంతో మట్టి వ్యాపారులు రంగాయిపల్లిలో శ్రీనివాస్‌పై, ముప్పిరెడ్డిపల్లి శివారులో అన్వర్ అనే వ్యక్తులపై దాడులకు దిగారు. వారు పోలీసులకు ఫిర్యాదులు సైతం చేశారు. అంటే మట్టి వ్యాపారులు ఎంతమేరుకు పేట్రేగిపోతున్నారో దీనిని బట్టి అర్ధమవుతుంది. దానికి తోడు పరిశ్రమలకు కేటాయించి భూముల నుంచి మట్టిని తీయకూడదు. అయినప్పటికి పరిశ్రమల ఏర్పాటు భూముల్లో గ్రీనరి కోసం వదిలేసిన భూముల్లో నుంచి కొందరు రాత్రి సమయాల్లో పెద్ద ఎత్తున టిప్పర్ల ద్వార తవ్వేసి తరలిస్తున్నారు. ఇందుకు టీఎస్ఐఐసి అధికారులకు ప్రతి రోజు వారిగా పెద్ద ఎత్తున డబ్బులను ముట్టచెబుతున్నట్టు కొండాపూర్ గ్రాస్థులు ఆరోపిస్తున్నారు. పరిశ్రమల భూముల్లో నుంచి పెద్ద ఎత్తున మట్టి అక్రమ రవాణా జరుగుతున్నా టీఎస్ఐఐసి అధికారులు ఎందుకు స్పందించడం లేదని వారికి ఎందుకు వత్తాసు పలుకుతున్నారని, ఇప్పటి వరకు ఏ ఒక్కరిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వారు ఆరోపణలు చేస్తున్నారు. ఈ విషయాలపై బీఆర్ఎస్ నాయకులు చింతల రవిముదిరాజ్ కూడా టీఎస్ఐఐసి, పోలీసు, రెవెన్యూ అధికారులకు కూడా పలు మార్లు పిర్యాదులు చేసిన్పటికి ఫలితం లేకుండా పోయిందని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా అక్రమ మట్టి దందాను కొనసాగిస్తున్న వారిపై టీఎస్ఐఐసి అధికారులు చర్యలు తీసుకుని మట్టి రవాణాను అడ్డుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయంపై టీఎస్ఐఐసి జోనల్ మేనేజర్ వివరవణ కోరేందుకు పలు మార్లు ఫోన్ చేసినప్పటికి స్పందించలేదు.

ఎంఎస్ఎస్ఓ ఆధ్వర్యంలో పుస్తె మట్టల పంపిణీ



నవ తెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ మండలం పాతూ ర్ చీపురు దుబ్బా తండాలోని నిరుపేద కుటుంబానికి చెందిన మూడవత్ కప్లి కుమార్తె మౌనిక వివాహానికి మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ మైనంపల్లి రోహిత్ రావు పుస్తెమట్టెలు అందజేశారు. ఎంఎస్ఎస్ఓ సభ్యులు పరశురాం గౌడ్, ఆనంద్, భరత్ రామ్, సాయిరాం యాదవ్, మండల మహే ష్, బద్రి, సంగమేశ్వర్, భాను, చేతుల మీదుగా వధువు కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాండ యువకు లు కేతావత్ రమేష్, భాస్కర్, రవి, అరవింద్ పాల్గొన్నారు.

నంగునూరి సేవలు అభినందనీయం

మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

నవ తెలంగాణ- గజ్వేల్



నంగునూరి సత్యనారాయణ గుప్తా సేవలు అభినందనీయమని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ మురం శెట్టి రాములు అన్నారు. సత్యనారాయణ జన్మదిన సందర్భంగా పలు కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, మున్సిపల్ వైస్ చైర్మన్ జఖియుద్దిన్ , కొండ పోచమ్మ దేవస్థానం డైరెక్టర్ గోలి సంతోష్, కిరాణావర్తక సంఘం అధ్యక్షులు, సిద్ధి బిక్షపతి,కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ, కైలాస ప్రభాకర్, కుంట ప్రభాకర్ ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న మొబైల్ సిఈఐఆర్ టెక్నాలజీతో స్వాధీనం

నవ తెలంగాణ-రాయపోల్



పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ సీఈఐఆర్ టెక్నాలజీతో మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకుని తిరిగి బాధితుడికి అప్పగించడం జరిగిందని బేగంపేట ఎస్ఐ అరుణ్ పేర్కొన్నారు. బుధవారం బేగంపేట పోలీస్ స్టేషన్ లో బాధితుడికి మొబైల్ ఫోన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మజీద్ పల్లి గ్రామానికి చెందిన మోసలి వెంకట రాములు తన ఫోన్ పోగొట్టుకున్నాడు.కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన వెబ్సైట్లో ఫోన్ యొక్క ఐఎంఈఐ నెంబర్ ను ఎంటర్ చేసి, బ్లాక్ చేశాడు. వెంటనే ఫోన్ దొరికిన వ్యక్తి దానిలో సిమ్ కార్డు వేసుకోవడంతో, ఈ వెబ్సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం రాగానే ఫోన్ దొరికిన వ్యక్తి నుంచి ఫోన్ ను స్వాధీనం చేసుకుని, పోగొట్టుకున్న వ్యక్తికి ఫోన్ అందజేయడం జరిగిందన్నారు. ఎవరైనా ఫోన్ పోగొట్టుకున్న గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొనిపోయిన, వారు వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్) పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చుని, తద్వారా కోల్పోయిన మొబైల్ ఫోన్ తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగన్ కుటుంబాన్ని పరామర్శించిన మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-హవెలిఘనపూర్



హవేళిఘనాపూర్ మండలం బొగుడ భూపతిపూర్ తాండకు చెందిన జగన్ కూలి పని కోసం హైదరాబాద్ వెళ్లాడు.ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందాడు.విషయం తెలుసుకున్న మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి బుధవారం వారి నివాసం బొగుడ భూపతిపూర్ తండాకు వెళ్లి మృతుడి భార్య పూర్ణను ఇద్దరు పిల్లలను పరామర్శించి ఓదార్చారు. కుటుంబం పెద్ద దిక్కును కోల్పోవడం బాధాకరమని ధైర్యంగా ఉండాలన్నారు. ఆర్థిక సహాయం రూ. 10,000/- అందజేశారు. ఎమ్మెల్యే వెంట జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మాణిక్ రెడ్డి, మెదక్ ఆత్మ కమిటీ చైర్మన్ అంజ గౌడ్, సీనియర్ జర్నలిస్టు జైపాల్ రెడ్డి, బొగుడ భూపతిపూర్ సర్పంచ్ మన్నె. లక్ష్మీనారాయణ,బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రవీణ్,నాయకులు దొమ్మాట.రాఘవరెడ్డి, పోశెట్టి, పళ్ళ. సాయిలు, శ్రీనివాస్, నవీన్, రమేష్ నాయక్,చక్రియ నాయక్,జవహర్ తదితరులు ఉన్నారు.

ప్రజా పోరాటంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి


సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వాలు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాల పై ప్రజా పోరాటాలకు ప్రజలందరూ సిద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్ పిలుపునిచ్చారు. బుధవారం హుస్నాబాద్ మండలం నాగారం,ఉమ్మాపూర్ మహ్మదాపూర్, గ్రామాల్లో సిపిఐ బృందం పర్యటించింది. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలవద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈనెల15న హుస్నాబాద్ లో చేపట్టే సిపిఐ బహిరంగ సభను జయప్రదం చేయాలని కూలీలను కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, ఏగ్గొజు సుదర్శన్ చారి, భారత జాతీయ మహిళా సమైక్య రాష్ట్ర నాయకురాలు గూడెం లక్ష్మి,జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ,ఎఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జనగాం రాజ్ కుమార్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకురాలు నేలవేణి స్వప్నతెలంగాణ రాష్ట్ర రైతు సంఘం హుస్నాబాద్ పట్టణ కార్యదర్శి ఏలూరు స్వాతి,సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి ఇజ్జగిరి కిష్టయ్య, మహ్మదాపూర్ గ్రామ కార్యదర్శి పిట్టల ప్రసాద్, ఉమ్మపూర్ సిపిఐ నాయకులు గుగ్గిళ్ళ కనకయ్య, సిపిఐ మండల నాయకులు పొదిల కుమారస్వామి, పిట్టల మొగులయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు పిట్టల సుధాకర్,కొమ్ము రవీందర్,మహిళ సమాఖ్య నాయకురాల్లు పిట్టల లక్ష్మి,దుద్దెడ శశిరేఖ,ఉపాధి కూలీలు,రైతులు,హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలు కాపాడిన అక్కన్నపేట పోలీసులు



నవతెలంగాణ-అక్కన్నపేట : అక్కన్నపేట మండలం కుందనవానిపల్లి గ్రామంలో పురుగుల మందు తాగిన ఒక వ్యక్తి ప్రాణాలను అక్కన్నపేట పోలీసులు కాపాడిన సంఘటన మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే కుందన్ వానిపల్లి గ్రామానికి చెందిన కన్నముల కొమురయ్య (35)అనే వ్యక్తి కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. వెంటనే కుటుంబ సభ్యులు 108 కాల్ చేయగా వాళ్లు సమయం పడుతుందని చెప్పారు. అదే సమయానికి అటువైపుగా పెట్రోలింగ్ వెళ్తున్న అక్కన్నపేట పోలీస్ వాహనాన్ని గమనించి ఆ కుటుంబీకులు ఆపారు. వెంటనే అక్కడి పరిస్థితిని గ్రహించిన హెడ్ కానిస్టేబుల్ కృష్ణ, కానిస్టేబుల్ యాదగిరి సదరు వ్యక్తిని హుటాహుటిన హుస్నాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స అందేలా చేసి ప్రాణాలు కాపాడారు. ప్రస్తుతం కొమురయ్య ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండడంతో వారి కుటుంబీకులు పోలీసుల ఔదార్యాన్ని గుర్తించి కృతజ్ఞతలు తెలిపారు.

వీవోఏలకు కనీస వేతనం అందించాలి





- సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాలస్వామి

నవ తెలంగాణ-మిరుదొడ్డి

గ్రామీణ ప్రాంతంలో పనిచేస్తున్న వీవోఏలకు కనీస వేతనం 26 వేల రూపాయలు అందించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాలస్వామి, మండల అధ్యక్షురాలు యమునా అన్నారు. మిరుదొడ్డి మండల సమైక్య కార్యాలయంలో ఏపీఎం కృష్ణారెడ్డికి సమ్మె పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామాల్లో పనిచేస్తున్న వివోఏలకు ప్రమాద బీమా 10 లక్షల రూపాయలతో పాటు ఉచిత వైద్యం అందించాలని అన్నారు. సెర్ప్ నుండి వివోఏలకు ఐడి కార్డులు అందించాలని కోరారు. పనిచేసే ప్రతి విఓఏ కు వ్యక్తిగత ఖాతాలో ప్రతినెల వేతనం నేరుగా జమ చేయాలన్నారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మెను కొనసాగిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జమున, వెంకటలక్ష్మి, స్వప్న, మంగమ్మ, శ్యామల, లావణ్య, నసీరుద్దీన్, భూపాల్, మహేష్, లక్ష్మి, రాణి, మైపాల్ పాల్గొన్నారు

వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

నవ తెలంగాణ -గజ్వేల్ : ఐకేపీ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఐడీ కార్డులు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు, చేర్యాల మాజీ జెడ్పిటిసి దాసరి కళావతి, సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం వీవోఏల సమ్మెకు వారు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీవోఏలకు కనీస వేతనాలు, సెర్ప్ ద్వారా ఐడీకార్డులు వచ్చే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు, అభయహస్తం రుణాలు ఇప్పించడంతోపాటు అనేక విధాలుగా ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో భాగస్వామ్యం అవుతున్న ప్రభుత్వ సమావేశాలకు డ్వాక్రా మహిళలు తీసుకువస్తున్న వివోఎ కుటుంబాలకు న్యాయం జరగడం లేదని అన్నారు. వస్తున్న 3900 వేతనాలతో కుటుంబాలు గడవని పరిస్థితి ఉందని వేతనాలు వెంటనే పెంచాలని అన్నారు. కార్మికులందరికీ భీమా సౌకర్యం కల్పించాలని ఆన్లైన్ రద్దు చేయాలని అన్నారు. గ్రామ సమైక్య సంఘం నుండి జీతాలు కాకుండా నేరుగా వివో ఎ లా ఖాతాలలో వేతనాలు జమ చేయాలని అన్నారు మూడో రోజు సమ్మెకు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి అత్తిని శారద, రానే బ్రేక్ లైనింగ్ యూనియన్ నాయకులు మద్దతు ఇవ్వడం మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ములుగు వర్గల్ జయదేవ్పూర్ మండలం వివో ఏలు యూనియన్ నాయకులు నికిత కనకయ్య ఎల్ల స్వామి, రుక్మిణి, బండ్ల స్వామి ,వేణుగోపాల్ సరిత, మౌనిక ,రాములు ,లతా ,బిక్షపతి, యాదగిరి, నర్సింలు, అండాలు, జ్యోతి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.